నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శనివారం | డిసెంబర్ 23,2023 | www.navatelangana.com

ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా సుదర్శన్



నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఎంజిబిఎస్ లో డిప్యూటీ సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న పగుడాల సుదర్శన్ ఐఎన్టియుసి ఆధ్వర్యంలోని ఆర్టీసీ యూనియన్ (ఎస్ డబ్ల్యూ యు) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గతంలో సిరిపురం గ్రామ హైస్కూల్ అధ్యక్షులుగా, రామన్నపేట జూనియర్ కాలేజ్ లో సహాయ కార్యదర్శిగా, ఆర్టీసీ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులుగా, ఆఫీస్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ జోనల్ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన ఎన్నిక పట్ల గ్రామంలోని సహచర మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఆలిండియా లాయర్స్ యూనియన్ మహాసభలను జయప్రదం చేయాలి

- ఐలు రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకరయ్య

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



ఈ నెల28 నుండి 30 వరకు కలకత్తాలో జరిగే 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర కార్యదర్శి అనంతుల శంకరయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు భవనంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు నీతి రఘుపతి, ఉపాధ్యక్షులు ఐతగోని లాలయ్య, ప్రభుత్వ ప్లీడర్ గుండు వెంకటేశ్వర్లు, న్యాయవాదులు బ్రహ్మచారి, తిరుమల, శేఖర్, ఎండి జబ్బర్, ఆఫ్ రోజ్, జలంధర్, సురేష్, యాదగిరి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎదురుచూపులు

అందని రైతుబంధు సాయం



రైతు బంధు. అన్నదాతకు ఆసరైన పెట్టుబడి సాయం. ఖరీఫ్, యాసంగి సీజన్లకు ఎంతో కొంత ఆసరైన సొమ్ము. ఈ పథకం పట్ల చిన్నచూపు చూస్తుండడం, పైగా అమలు చేయడంలో చిత్తశుద్ధి కన్పించడంలేదు. యాసంగి సీజన్ మొదలై అన్నదాతలు సాగుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి టైంలో రైతుబంధు కీలకంగా మారింది. రేవంత్ సర్కారు పాత పద్ధతిలోనే రైతుబంధు నిధులు వేయాలని ఆదేశించినా ఇప్పటికీ రైతుల ఖాతాల్లో పడకపోవడం అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అసలు రైతుబంధు పడుతుందా లేదా ? సాధ్యాసాధ్యాలేంటి ? అని ఆరా తీస్తే కొన్ని ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఓ క్లస్టర్ ఏఈవోను సంప్రదిస్తే అసలు విషయాలు బయటకొచ్చాయి.

- ప్రయివేటు అప్పులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు
- ఆందోళనలో తెలంగాణ అన్నదాతలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ఎస్ సర్కారులో రైతుబంధుఒక్కో సీజన్‌లో సుమారు రూ. 7 వేల కోట్లకు పైగా 60 లక్షల మంది రైతుల ఖాతాల్లో 11 సీజన్ల పాటు విజయవంతంగా వేస్తూ వచ్చింది. అయితే సర్కారు మారడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తామని ప్రకటించింది. ఇంత పెద్ద మొత్తంలో పథకాన్ని అమలు చేసేందుకు గత ప్రభుత్వం విభజిత జిల్లాల వారీగా క్లస్టర్లను ఏర్పాటు చేసుకుని ఏఈవోలకు చార్జ్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 2600 క్లస్టర్లు ఉన్నాయి. ఒక్కో క్లస్టర్ కింద 8-10 వేల ఎకరాలు ఉన్నట్లు తెలిసింది. ఆయా క్లస్టర్లకు ఆర్థిక శాఖ నుంచి గతంలో ఏకమొత్తంలో డబ్బు జమ అయ్యేది. క్లస్టర్ ఏఈవో దగ్గర ఉన్న వివరాల ప్రకారం రైతుల ఖాతాల్లో డబ్బు జమ అయ్యేది. కానీ రైతు బంధు వేస్తున్నామని సీఎం చెప్పి పక్షం రోజులౌతున్న ఎకరం పొలం ఉన్నవారికి కూడా రైతు బంధు ఇప్పటి వరకు పడలేదు.

ఇక ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఓ క్లస్టర్ ఏఈవో కింద 8000 ఎకరాలుంటదట. అన్ని ఎకరాలకు రైతుబంధు వేయాలంటే మొత్తం రూ. 4.65 కోట్లు కావాలని చెప్పారు. అయితే ఇప్పటి దాకా సదరు క్లస్టర్ ఏఈవోకు జమ అయినవి రూ. 13 లక్షలు మాత్రమే. రోజుకు రూ. 2 లక్షల చొప్పన జమ చేస్తున్నారని, వాటితో రైతుల ఖాతాల్లో ఎలా సర్దుబాటు చేయాలో అర్థం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోనీ ఎకరం రైతులకు వేయాలన్నా సుమారు రూ. 45 లక్షలు కావాలట. ఇప్పటికి ముట్టింది రూ. 13 లక్షలు మాత్రమే. దాంతో అరెకరం రైతులను గుర్తించి వేస్తున్నట్టు చెప్పారు. ఇక రెండెకరాల లోపు రైతులకు వేయాలంటే రూ. 2.25 కోట్లు కావాలని చెప్పారు. ఈ లెక్కన తన క్లస్టర్ కింద ఇప్పటి దాకా 20 శాతం రైతులకు కూడా రైతుబంధు అమలు చేయలేదని అన్నారు.

రైతుబంధు డబ్బుల కోసం ఎదురు చూస్తున్నాం

వెంకన్న ఉట్లపల్లి



ఏసంగి సీజన్ కి రైతుబంధు డబ్బులు ఇప్పటి వరకు పడలేదు. వేస్తున్నామని చెప్పారు. నేటి వరకు నాకు పడలేదు. నాకు ఎకరం 10 గుంటలు పొలం ఉన్నది. పెట్టుబడి సాయం కింద గతంలో నవంబర్లోనే పడేది కానీ నేటి వరకు డబ్బులు ఎకౌంట్లో పడలేదు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని తూర్పు గూడెం గ్రామ సర్పంచ్, వంగాల శ్రీశైలం, ఎంపీఓ ,ఎం ఏ సలీం అన్నారు. ప్రధానమంత్రి వికాసత భారత సంకల్పయాత్ర బృందం శుక్రవారం మండలంలోని తూర్పు గూడెం, గొలనుకొండ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. అదేవిధంగా 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఆర్ మీనా, ఏపీజీవీబీ, ఆంధ్రా బ్యాంకు మేనేజర్ లు రామకృష్ణ, రమణ కుమార్, గొలనుకొండ సబ్ సెంటర్ డాక్టర్ సుప్రజ, పిహెచ్సిసి సూపర్వైజర్ యాకయ్య, ఆరోగ్య మిత్ర, మొగలగాని కాటమయ్య, పంచాయతీ సెక్రెటరీ కనకరాజు, ఏఈఓ శాలిని, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజురీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాల్ల నాగరాజు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య భవనంలో జిల్లా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం ముందు అనేక సమస్యలు సవాళ్లు ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం నిత్యం సంక్షేమ రంగంలో ముందు ఉన్నామని గొప్పలు చెప్పుకుందని విమర్శించారు. సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచుతామని చెప్పి కాగితాలకే పరిమితం చేసిందన్నారు. హాస్టల్ విద్యార్థులకు బకాయిలో ఉన్న మెస్ చార్జీలు బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ జనవరి 12న సుమారు 16 విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘంజిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కావ్య, జిల్లా ఉపాధ్యక్షులు రమావతి లక్ష్మణ్, బుడిగ వెంకటేష్, కుర్ర సైదానాయక్, కోరే రమేష్, రవీందర్, ప్రసన్న, రావణ్, జగదీష్, జగన్, వీరన్న, సంపత్ పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- డీఈ వెంకటకృష్ణయ్య

నవతెలంగాణ-గరిడేపల్లి



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్కో డివిజనల్ అధికారి వెంకటకృష్ణయ్య తెలిపారు. గరిడేపల్లి విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ లో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ గ్రీవెన్స్ డేను విద్యుత్ వినియోగదారులు సద్వినియోగ ం చేసుకోవాలని ఆయన కోరారు. ఇకనుంచి ప్రతి శుక్రవారం విద్యుత్ కార్యాలయాల్లో గ్రీవెన్స్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు అందించే పిర్యాదలలో ఆర్థికపరమైనవి కాకుండ ఇతర సమస్యలుంటే వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి రావిరాల నగేష్, స బ్ ఇంజనీర్ సాయికుమార్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుర్చీ వేసుకొని పనిచేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- ఆలేరు రైల్వే అండర్ పాస్ పనుల పరిశీలన
- 28 నుండి పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరు



ఆలేరు పట్టణంలో నాలుగేండ్లుగా అసంపూర్తిగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులను కుర్చీ వేసుకొని చేపిస్తానని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలో అండర్‌పాస్ పనులను పరిశీలించారు. గత ప్రభుత్వా నిర్లక్ష్యంవల్ల ఆలేరు పట్టణంలోని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అండర్ పాస్ బ్రిడ్జి పనులు పూర్తయ్యే వరకు కుర్చీ వేసుకుని పూర్తి చేస్తా అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు శంకరయ్య బిల్యా నాయకులను మిగిలిపోయిన పని కావలసిన నిధులు డబ్బులు రాని నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 34 మంది నిర్వాసితులకు డబ్బులు రావాల్సి ఉందని చెప్పారు. తాను వెంటనే రాష్ట్ర ఫైనాన్స్ సెక్రెటరీ తో మాట్లాడి డబ్బులు మంజూరు చేయిస్తానని చెప్పారు. ఈనెల 28 నుండి పనులు ప్రారంభించాల్సిందిగా కాంట్రాక్టర్లతో మాట్లాడారు. ప్రభుత్వ విప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఆలేరు పట్టణంలో కి వచ్చి రాగానే అండర్పాస్ పనులపై దృష్టి పెట్టడం ఆలేరు పట్టణ ప్రజలందరినీ ఆకర్షించింది ఎన్నికలకు ముందు తనని గెలిపిస్తే మొట్టమొదటగా అండర్‌పాస్ పనులను పూర్తి చేసేందుకు దృష్టి పెడతానని హామీ ఇచ్చానని అందుకే పరిశీలనకు వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలోయాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా హేమేందర్ గౌడ్, ఆలేరు ఎంపీపీ జి అశోక్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎజాజ్, నాయకులు ఎండి.జైనువుద్దీన్ నీలం పద్మ వెంకటస్వామి, కౌన్సిలర్స్ శమంతా రెడ్డి ,సునీత శ్రీనివాస్ రెడ్డి, ముదిగొండ శ్రీకాంత్ ,ఎండి.బాబా, సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఎ.ఇక్బాల్ , అర్అండ్‌బీ ఈఈ శంకరయ్య, డీఈ బిల్యా నాయక్ ,ఏఈ కరుణాకర్ ,వివిధ పార్టీల వారు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

- ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్ సరికాదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
- సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రతిపక్ష పార్టీల ఎంపీ సభ్యుల సస్పెన్షన్ చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాల పట్ల ప్రశ్నిస్తే లోక్ సభ, రాజ్యసభలో పార్లమెంటు సభ్యులను 146 మందిని సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ శుక్రవారం జిల్లా మిర్యాలగూడలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతులను నొక్కే విధంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని అన్నారు. పార్లమెంటులో బిజెపి ఎంపీ ఇచ్చిన పాసులతో పార్లమెంటులోకి జొరబడి పొగ బాంబు లేసి దేశం మొత్తం విస్తుపోయేవిదంగా ఘటన జరిగిందని, .దీన్ని వ్యతిరేకిస్తూ దీనిపైన సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్న పార్లమెంటు సభ్యుల పై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. పార్లమెంట్ కు భద్రత లేకుండా పోయిందనె, పొగబాంబు దాడికి భద్రత వైఫల్యాలమే కారణమని దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటుకు, సభ్యులకు భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభలో పార్లమెంటు లోక్ సభలో నుండి ప్రతిపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్టుగా స్పీకర్ ప్రకటించడం అన్యాయం మన్నారు. ఎవరైతే పార్లమెంటులోకి పోవడానికి అనుమతి ఇచ్చి పాసులు ఇచ్చి పంపించారో వారిపై ఎ లాంటి చర్యలు లేవని ఆరోపించారు. బిజెపి ఎంపీ పాసులు ఇచ్చారు. కాబట్టి అతనిపైన చర్యలు తీసుకోవాలన్నారు. అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని, అతన్ని సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. ప్రశ్నించిన ఎంపీలను సస్పెండ్ చేయడానికి సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. భద్రత, రాజ్యం, గొప్ప దేశభక్తి గురించి గొప్ప గొప్ప మాటలు మాట్లాడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం మినిస్టర్ అమిత్ షా భద్రాతపై కనీసం నోరుమేదుప పోవడం దారుణంమన్నారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, మల్లు గౌతమరెడ్డి, బావండ్ల పాండు, రెమడాల పరుశురాములు, వరలక్ష్మితిరుపతి రామూర్తి, నాయకులు పగిడోజు రామూర్తి, పిల్లుట్ల సైదులు, ప్రమీల, అరుణ, పూలమ్మ, దేశిరామ్, రామకృష్ణ, వెంకన్న, కోడిరెక్క మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణం కాపాడేందుకు మొదటి ప్రాధాన్యత

- ప్రడాదికి కోటితో చెట్ల పెంపకం
- విద్య,వైద్యానికి రూ.2 కోట్లు కేటాయిస్తున్నాం
- ప్రత్యక్షంగా,పరోక్షంగా 2500 మందికి ఉద్యోగ,ఉపాధి
- న్రాగార్జున సిమెంట్ ఎండికలిదిండి గౌతమ్

నవతెలంగాణ-మఠంపల్లి



పరిశ్రమ పరిధిలో పర్యావరణం కాపాడేందుకు మొదటి ప్రార్థిస్తున్నామని,ఏటాకోటి రూపాయలతో చెట్లు పెంపకం చేపడుతున్నామని నాగార్జున సిమెంట్ పరిశ్రమ ఎండి కలిదిండి గౌతమ్ అన్నారు.పరిశ్రమ స్థాపించి 40 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా పరిశ్రమ వ్యవస్థాపకులు కలిదిండి రామచంద్రరావు విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమంలో రోజుకు మూడు మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి చేస్తున్నామని,60 వేల టన్నులు బైసన్ బోర్డు తయారు చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమలో 400 మంది పర్మినెంట్ ఉద్యోగులు,2వేళ మందికిపైగా ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి కల్పిస్తున్నామన్నారు.పరిశ్రమ పరిధిలోని గుండ్లపల్లి, రామచంద్రపురం,మట్టపల్లి వంటి గ్రామాలకు తాగునీరు,చెట్ల పెంపకం, శానిటేషన్,విద్యా,వైద్యం అందిస్తున్నామన్నారు,గుండ్లపల్లిలో 20,మట్టపల్లిలో 90 మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు.విద్యా, వైద్యం కోసం ఏటా రెండు కోట్లు కేటాయిస్తున్నామన్నారు.తమ పరిశ్రమ పాఠశాలలో ఒకటి నుండి పది వరకు చదివిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వెళితే వారికి పరిశ్రమ తరపున ఆర్థిక సాయం అందిస్తున్నా మన్నారు.హాస్పిటల్‌లో అన్ని రకాల రక్తపరీక్ష చేయడం జరుగుతుందన్నారు.కంటి, దంతవైద్యులను నియమించి చుట్టుపక్కల గ్రామాలకు,తండాల ప్రజలకు ఉచిత సేవలు అందిస్తున్నామన్నారు.రెండేండ్లలో పరిశ్రమకు రైల్వేలైన్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నం జరుపుతుందన్నారు.పోటీ పరీక్షలు కోచింగ్ ఇస్తున్నామన్నారు. పాఠశాలలో క్రికెట్ కోచింగ్ తీసుకున్న విద్యార్థి అండర్ 16 అంతర్జాతీయ పోటీకి ఎంపికయ్యారన్నారు.పరిశ్రమ తరపున ఈప్రాంతంలో తమ వంతుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎస్.చక్రధర్,బర్డ్స్ జీఎం రఘువర్మ,పరిశ్రమ జీఎంసతీష్‌కుమార్, సీనియర్‌మేనేజర్ దస్తగిరిరెడ్డి,యూనియన్‌నాయకులు శ్రీనివాసచార్యులు,కేశవరాజు, చెన్నూరు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

- 12 మందికి ఇద్దరే హాజరు
- టూర్‌కు వెళ్లిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి మున్సిపాలిటీ సాధరణ కౌన్సిల్ సమావేశం కోరం లేక వాయిదా పడింది. చైర్మెన్ ఏనబోయిన అంజనేయులు అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ సమావేశమయ్యారు.35 మంది సభ్యులున్న మున్సిపాలిటీ సమావేశానికి 12 మంది హాజరైతేనే సమావేశం నిర్వహిస్తారు. అయితే ఈ సమావేశానికి బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు అందే శంకర్, ఏవీకిరణ్‌కుమార్,తో పాటు వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్యలు మాత్రమే హాజరయ్యారు. ముందుగా కమిషనర్‌భట్టు నాగిరెడ్డి కోరం లేనందున అర గంట వాయిదా వేశారు. మరో సారి సమావేశం ఏర్పాటు చేసిన కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా వేస్తున్నట్లు కమిషనర్ ప్రకటించారు.

రాజీనామా చేయాలని డిమాండ్

భువనగిరి మున్సిపాలిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులు మున్సిపాలిటీ విలీన గ్రామం రాయిగిరి గ్రామాలకు ఇచ్చారని గతంలోనే అనేక సార్లు అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై మున్సిపల్ పాలక పక్ష కౌన్సిలర్లు పలు సందర్భాల్లో విమర్శలు చేశారు. ఆయన పట్టించుకోకపోవడంతో అధికారంలో బీఆర్ఎస్ ఉండడంతో ఏమి చేయని పరిస్థితిలో ఉన్నారు. జూన్ 7న చైర్మెన్ అంజనేయులు, వైస్ చైర్మెన్ కిష్టయ్యపై అవిశ్వసం పెట్టాలని అప్పటి కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. కాగా అవిశ్వసంపై స్టే తెచ్చుకోవడం ఆగిపోయింది. హైకోర్టులో పలు వాధనలు తరువాత అవిశ్వాసం ఏర్పాటు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో పలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో మరో సారి అవిశ్వాసం తీర్మానం ఏర్పాటు డిమాండ్ చేస్తున్నారు.

11 మంది గుంటూరు టూర్?

ఈ నెల 22న కౌన్సిల్ సాధారణ సమావేశం నేపథ్యంలో 20 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లలో 11 మంది టూర్ వెళ్లారు. ఈ నెల 21వ తేది వెళ్లిన కౌన్సిలర్లు రాలేదు. బీఆర్ఎస్‌కు చెందిన కేవలం ఇద్దరు కౌన్సిలర్లు, చైర్మెన్, వైస్ చైర్మెన్ మాత్రమే సమావేశంలో ఉన్నారు. స్థానికంగా పట్టణంలో ఉన్న ఐదు గురు కౌన్సిలర్లుకుడా సమావేశంకు రాలేదు. ముందస్తు ఎత్తుగడలో భాగంగానే 9మంది కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు, 5గురు బీజేపీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంకు బైకాట్ చేసి వెళ్లలేదు.

కలెక్టర్‌ను మరోసారి కలవనున్న కౌన్సిలర్లు

అవిశ్వస తీర్మానం పెట్టాలని డిమాండ్ చేస్తూ మరో సారి కలెక్టర్‌ను కౌన్సిలర్లు కలవనున్నట్లు సమాచారం. ఏ పార్టీ వారు చైర్మెన్, వైస్ చైర్మెన్ అయిన పర్వలేదు కాని భువనగిరి పట్టణానికి చెందిన వారు మాత్రమే కావాలని ఏకాభిప్రాయంతో ఇప్పటి వరకు పలు సందర్భాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో తీర్మాణం చేసుకున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వబోము అని బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్ ప్రకటించారు. దీంతో సందిగ్దిలో కాంగ్రెస్ కౌన్సిలర్లు పట్టు పట్టారు. బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కలిసి చైర్మెన్, వైస్ చైర్మెన్ తీసుకోనే అవకాశం ఉందని కొద్ది ఆర్థిక పరిస్థితి మేరుగ్గా ఉన్న కౌన్సిల్‌చైర్మెన్ పీటం తీసుకోనే అవకాశముందని పలువురు కౌన్సిలర్లు చెబుతున్నారు.

బీఆర్ఎస్‌కు, బీజేపీ మద్దతు?

రాజకీయ ఎత్తుగడలో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి బీజేపీ పార్టీ మద్దతు ఇచ్చి చైర్మెన్ ఒక పార్టీ, వైస్ చైర్మెన్ ఒక పార్టీ తీసుకొనే భాగుంటుందని భావిస్తున్నట్లు సమాచారం ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నిక దృష్ట్యా ఎలాగైన కాంగ్రెస్‌కు బీజేపీ పార్టీ మద్దతు ఇవ్వదు. బీఆర్ఎస్ పార్టీకి ఇస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికలో లాభం వస్తుంది అని భావిస్తున్నట్లు సమాచారం.

మాజీ ఎమ్మెల్యే పైళ్లా ఆరా

భువనగిరి మున్సిపాలిటీలో అవిశ్వాసం పై జరుగుతున్న చర్చ సందర్భంగా తమ బీఆర్ఎస్ కౌన్సిలర్లు చెక్కు చదరకుండా ఉండటానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆరా తీసి వారి ప్రయత్నాలకు అడ్డకట్టు వేసినట్లు సమాచారం. అందులో భాగంగా కౌన్సిలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. కౌన్సిల్ సమావేశానికి వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య భువనగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ ఏవి కిరణ్ కుమార్, కౌన్సిలర్ అందే శంకర పంపించి కౌన్సిల్ సందర్భంగా ప్రతి పక్షాలు చేసే కార్యక్రమాలను పూర్తిస్థాయిలో తెలుసు కొన్ని విధంగా చేశారు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రోజు నుండి అవిశ్వాసం పై అంతర్గత పోరు, ప్రతిపక్షాల ప్రయత్నాలు జరుగుతూనే ఉంది. ప్రస్తుత బిఆర్ఎస్ చైర్మన్ అంజనేయులు యధాతధంగా ఉండడానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు మూడు లక్షల నగదును డిమాండ్ చేసినట్లు సమాచారం ఎట్టికేలకు చైర్మెన్ ఎనబోయిన అంజనేయులు కౌన్సిలర్ల మధ్య ఒక ఒప్పందం జరిగినట్లు ఈ టూరు ద్వారా తెలుస్తుంది.

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



చిన్నతనం నుంచే విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచేలా మెళకువలు నేర్చుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ యువ నేత నల్లమోతు సిద్దార్థ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సంతోష్‌నగర్‌లో గల శివాని హైస్కూల్‌లో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఆయన హాజరై ప్రారంభించి మాట్లాడారు. విద్యతోపాటు సమాజంలో వచ్చే రుగ్మతలను ఎలా ఎదుర్కోవాలో ఇటువంటి అంశాలపై కూడా అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్ ఫెయిర్ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులను తిలకించి మెరుగైన నైపుణ్యం కనబరిచిన వారిని అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, దామరచర్ల జడ్పీటీసీ ఆంగోతు లలితహతీరాంనాయక్, పెద్ద కోటిరెడ్డి, ఎంఈవో బాలాజీనాయక్, పాఠశాల యాజమాన్యం కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టపాకలో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో (క్రియేటర్ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్, మేనేజింగ్ ట్రస్టీ సామల భాస్కర్) ఆధ్వర్యంలో మెగా వైద్య ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో హైదరాబాదులోనినాంపల్లి కేర్ హాస్పిటల్ కు చెందిన డాక్టర్లు సయ్యద్ కుమార్,శివకుమార్, ప్రదీప్ రెడ్డి, బోర్డు డైరెక్టర్,మేనేజర్ ప్రవీణ్ కుమార్, నిపుణులైన డాక్టర్లచే ఈసీజీ,ఎముకలకు సంబంధించి షుగర్ , బీపీ, జనరల్ 190 మంది రోజలకు వైద్య పరీక్షలు నిర్వహించీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల భాస్కర్ గ్రామస్తులు డాక్టర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సౌమ్య

నవతెలంగాణ-నేరేడుచర్ల



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలానికి చెందిన సిరికొండ సౌమ్య ఎంపికైంది. మండలంలోని పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని సిరికొండ సౌమ్య స్కూల్ గేమ్స్ 2023 అండర్ 14(బాలికల కబడ్డీ) విభాగంలో దేవరకొండలో జరిగిన జోనల్ మీట్ నందు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు తెలిపారు., జనగామ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో సౌమ్య పాల్గొంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఎంపికైన సిరికొండ సౌమ్యను పాఠశాల పీఈటీ హుస్సేన్,ఉపాధ్యాయులు రాఘవరెడ్డి,వెంకటేశ్వర్లు, శ్యాంకుమార్, గోపయ్య,యాదయ్య, యస్మిన్, జయ ప్రకాష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరికొండ. అనిల్‌కుమార్, గ్రామస్తులు అభినందించారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెన్‌పహాడ్

టీఎస్‌యూటీఎఫ్ ముండల కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండలకేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు.కాగా నూతన అధ్యక్షునిగా మైలారపు వెంకన్న, ప్రధానకార్యదర్శిగా బండ్ల రమేశ్,ఉపాధ్యక్షులుగా కె.గోపి, ఎన్ .ధనలక్ష్మి, కోశాధికారిగా కీత వీరేంద్ర, కార్యదర్శులుగా బి.రాంజీ, బి.గోవింద్, ఎన్.వెంకటేశ్వర్లు ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజలకు సేవలు అందించడమే నా లక్ష్యం

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రజలకు సేవలుఅందించడమే నా లక్ష్యం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.శుక్రవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గం రజాకార నుండి నేడు తెలంగాణ ఏర్పడినట్టు వరకు పోరుబాటలకు నిలయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన ఆరు గ్యారెంటీ ల పథకాన్ని



అమలు చేస్తుందన్నారు. అంతకుముందు ఆయన వి విధి శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు ప్రజలకు కావలసింది వైద్య, విద్య, విద్యుత్, రోడ్డు నిర్మాణాలు ముఖ్యమన్నారు.ఈ మౌలిక సదుపాయాలపై అధికారులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు.ప్రజలకు మనంబాధ్యతాయుతంగా జవాబు దారితనంగా వ్యవహరించాలన్నారు.విద్యారంగ సమస్యలపై ఎంఈఓ బాలు నాయకుడు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో పూర్తిగా సమస్యలు వలయంలో ఉన్నాయని విద్యార్థుల విద్యాభివృద్ధి కృషి చేయాలని ప్రతి పాఠశాలను తనిఖీ చేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డితో మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ రంగం రైతులకు పూర్తిగా వివరించాలని పట్టుగొమ్మలన్నారు.అందుకు రైతులు నూతన వ్యవసాయ రంగాలపై ఆరుతడి పంటలపై చిరుధాన్యాలు వంటి అవగాహన కల్పించాలన్నారు. రేషన్ బియ్యం సక్రమంగా నిర్మాణం జరిగేలా బియ్యం జీవనధారణ ముఖ్యమని అడ్డదారులు అమ్మకాలు నిర్వహిస్తున్నారన్నారు.రెవెన్యూ అధికారులు అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యాధికారితో మాట్లాడుతూ మండలంలో ఎన్ని ప్రాథమిక సెంటర్లు ఉన్నాయని.. ఖాళీగా ఎంతమంది సిబ్బంది ఉన్నారని..సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవ అందించాలన్నారు. అంగన్వాడీ సెంటర్లను సక్రమంగా నిర్వహణ చేయాలని సూచించారు. రైతులకు విద్యుత్ ముఖ్యమని విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ నీటి సమస్యలు ఎక్కడ తలెత్తకుండా అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ అధికారులు నీరందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పీఏసీఎస్,ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మకం సక్రమంగా జరగలేదన్నారు.యాసంగి పంటలకు రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరిగేలా చూడాలన్నారు.అనంతరం వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్,పీఏసీఎస్ చైర్మెన్ కుంట సురేందర్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, శ్రీనివాసులు,ఎంపీడీవో ఉమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన వివిధ శాఖల అధికారులు

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నరసయ్యయాదవ్, వివిధ శాఖల చిన్న అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సిబ్బంది ప్రత్యేక పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు.

సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ ఎమ్మెల్యేగా మందుల సామేలు గెలిచి తొలిసారి మండల వచ్చిన ఆయన్ను కాంగ్రెస్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి. యోగానందాచార్యులు, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షులు మోరపాక సత్యం, దాసరి సోమయ్య, కోర పిడుతా అవిలయ్య, స్థానిక నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ చర్యలను ఉపసంహరించుకోవాలి

- ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి
- కాంగ్రెస్,వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సూర్యాపేట



పార్లమెంట్ సభ్యులను అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసి కేంద్ర బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు పాల్పడిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, దళిత మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్‌యాదవ్ ఆరోపించారు. ఇండియా కూటమి ఇచ్చిన పిలుపులో భాగంగా ఆయా పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర నిరసన తెలిపారు.అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్‌లో చోటు చేసుకున్న పొగ బాంబు ఘటనపై సమగ్ర చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరారు. పార్లమెంట్‌కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు.దీనిపై స్పష్టంగా సమాధానం చెప్పకుండా ప్రతిపక్ష పార్టీల నోరు నొక్కేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు.బీజేపీ వైఖర్ని ఎండగడుతూ ప్రశ్నిస్తున్న 146 మంది పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడాన్ని అఖిలపక్ష పార్టీలుతీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా పార్లమెంట్‌లో బీజేపీ నిరంకుశంగా వ్యవహరించడాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు దేశవ్యాప్తంగా చేస్తున్నామని తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, ప్రజావ్యతిరేక పరిపాలన కొనసాగిస్తున్న బీజేపీని గద్దె దించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ,కాంగ్రెస్ నాయకులు చింతమల్ల రమేశ్,కక్కిరేణి శ్రీనివాస్, వీరన్ననాయక్, ఆలేటి మాణిక్యం, అబ్బుల్ రహీం, పోలబోయిననర్సయ్యయాదవ్,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లిసైదులు, కోట గోపి, జిల్లపల్లి నర్సింహారావు, ధనియాకుల శ్రీకాంత్, దండ వెంకట్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, ములకలపల్లి రాములు, వల్లపుదాసు సాయికుమార్, రాంబాబు, మందడిరాంరెడ్డి, బచ్చల కూర రామ్ చరణ్, వినోద్ నాయక్, కమల లింగయ్య, నల్లమేకల అంజయ్య, షేక్‌జహంగీర్, నాగిరెడ్డి, శేఖర్‌రెడ్డి, దండ శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు, బూర వెంకటేశ్వర్లు, అనంతుల మల్లేశ్వరి, ఉప్పునూతల కోటమ్మ, ఖమ్మంపాటి రాము, నిమ్మల ప్రభాకర్, రెమిడాల రాజు, లత్తు, గోపగాని రవి, న్యూ డెమోక్రసీ నాయకులు బొడ్డుశంకర్, పోలేబోయిన కిరణ్, కునుకుంట్ల సైదులు, పుల్లూరి సింహాద్రి, వీరబోయిన రమేష్, బొల్లె వెంకన్న, భీమిరెడ్డి, భరత్, రహీం, బండి రవి, ప్రజాపంథా నాయకులు రాంజీ, వీరబాబు, మోష, బన్నీ, గులాం, సూరం రేణుక, బహుజన శ్రామిక రాజ్యం రాష్ట్ర కన్వీనర్ చామకూరి నర్సాగౌడ్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు నాగేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా నడిరోడ్డుపై గుంత

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట పట్టణంలో ఇటీవల జరిగిన ఎన్నికలకు ముందు హడావుడిగా వేసిన రోడ్ల నాణ్యత లోపించింది అనడానికి నిదర్శనమే ఈ దృష్యం.ప్రజలు అనుమానిస్తున్నట్లు గానే రోడ్డు నిర్మాణం నాణ్యత లేదని అర్థం అవుతున్నది. పట్టణంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఎస్వీ డిగ్రీ కళాశాల నుంచి జాతీయ రహదారి వరకు నూతన రోడ్లను నిర్మిస్తున్నారు. కొన్ని నెలల క్రితమే ఎస్వీ కళాశాల నుంచి కోర్టు చౌరస్తా వరకు రోడ్డు నిర్మాణం జరుగగా.ఇటీవల ఎన్నికల ముందు కోర్టు చౌరస్తా నుంచి జాతీయ రహదారి వరకు రోడ్ల పనులు జరుగుతున్నాయి. ఒక పక్క పనులు జరుగుతుండగానే మరో పక్క పోస్టాఫీస్ వద్ద రోడ్డపై పెద్ద గుంత ఏర్పడింది. ఇక్కడ ఏలాంటి డ్రయినేజీ లేకున్నా నడిరోడ్డుపై ఇంత పెద్ద గుంత ఏర్పడడం నాణ్యత లోపమని స్పష్టంగా అర్థమవుతుంది.



సన్నిధానంలో ప్రతిరోజు స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు బ్రదర్స్ సన్నిధానంలో అయ్యప్ప స్వాములకు పదేండ్లుగా నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు అన్నదానం నిర్వహిస్తున్నారు.కాగా శుక్రవారం దాతలు నర్రా లక్ష్మి శ్రావణి,కంసాని యశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు సైదయ్య, రేణుక సన్నిధానంలో స్వాములకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో సీతారాంసింగ్,గురు స్వామి రంగారావు, స్వాములు పాల్గొన్నారు.



మన్సూర్ అలీ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణ నివాసి సూర్యాపేటజిల్లా మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.కె మన్సూర్ అలీ, ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షుడు మూలకలపల్లి నర్సింహారావు శుక్రవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్.ఎం.పి పిఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమెకు వినతిపత్రం సమర్పించి తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్ఎంపీల సంఘం గౌరవ అధ్యక్షుడు షేక్ బాబు, హుజూర్‌నగర్, మఠంపల్లి, చింతలపాలెం మండలాల అధ్యక్షులు ఉపేంద్ర, ప్రసాద్, షేక్ శంషుద్దీన్, సిహెచ్ వెంకటేశ్వర్లు ,రాంబాబు, సన్నిధి వెంకటేశ్వర్లు,భాస రామారావు, పూలరాజు ఆదినారాయణ, బ్రహ్మం, కొండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎస్వీ హైస్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

కోదాడరూరల్: పట్టణంలోని ఎస్ వి హైస్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దైవ ప్రసంగీకులు యేసయ్య పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేశారు. విద్యార్థులు క్రిస్మస్ పండుగ సందర్భంగా వేసిన వేషధారణ అందర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్వీ విద్యాసంస్థల చైర్మెన్ ముత్తినేని సైదేశ్వరరావు, ప్రిన్సిపాల్ వల్లి పద్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్లతో బుద్ధి చెప్పినా అహంకారం తగ్గలే

నవతెలంగాణ-తిరుమలగిరి

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా 50 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో మందుల సామేలును గెలిపించి మాజీ ఎమ్మెల్యే గాదరి



కిషోర్‌కు ఓటమితో బుద్ధి చెబితే ఓటమిని జీర్ణించుకోలేక మందుల సామేలును అవమానపరిచే విధంగా మాట్లాడిన కిషోర్‌కుమార్‌ను నియోజకవర్గంలో తిరగకుండా చేస్తామని, ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్పిన అహంకారం తగ్గలేదని తిరుమలగిరి మున్సిపాలిటీ మాలిపురం గ్రామ శాఖ స్నేహ యువజన సంఘం అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్ హెచ్చరించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ గాదరి కిశోర్ చేసిన అక్రమాలను భూ కబ్జాలు, ఇసుక దందాలు, దొంగ నోట్ల వ్యాపారం, దాడులు లాంటి అఘాయిత్యాలు చేశాడని, ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెప్పారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి గాదరికి లేదన్నారు. ఓటమిపై సమీక్ష చేసుకొని తాను చేసిన తప్పులు సవరించుకోవాలే తప్ప ఇతరులపై అనుచితవ్యాఖ్యలు చేస్తే ప్రజలుతగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగాల ప్రవీణ్, పోతరాజు పరుశరాములు, పోతరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'కోవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఆరోగ్య సిబ్బందికి, ఆశాకార్యకర్తలకు కోవిడ్ జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.ఈసందర్భంగా మండల ఆరోగ్య అధికారిణి మల్లెల వందన మాట్లాడుతూ గర్భిణులు గర్భం సమయంలో మానసిక సమస్యలు గురించి అవగాహన,చిన్న పిల్లలలో న్యుమోనియా, నీళ్ల విరేచనాల బారిన పడకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మాలోతుబిచ్చునాయక్, సూపర్ వైజర్ రామచంద్ర, స్వరూపకుమారి, పల్లె దవాఖాన డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని ఉండ్రుగొండ గ్రామానికి చెందిన మేడబోయిన లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయన కుటుంబసభ్యులకు కాంగ్రెస్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం 100 కిలోల బియ్యాన్నివిరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు మేడబోయిన నాగరాజు, మూడవ వార్డు సభ్యులు గుడిసె రామకృష్ణ , యలగబోయినమధు, చింతల జానయ్య, పల్లేటి జనార్దన్, పల్లేటివెంకన్న, గుడిసెలింగయ్య, బైరుసైదులు, బిట్టురాంబాబు,గుండురామ్మూర్తి,అడప రంజిత్ కుమార్,చింతల ముత్తి రాజు, కాంపాటి గోవర్ధన్, కాంపాటి ఏసోబు, బొంబాయి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీ లక్ష్మీ నృసింహుని ఆలయంలో నేటి నుండి జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయినట్టు అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయకుమార్, కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్ తెలిపారు.శుక్రవారం ఏర్పాట్ల పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22,23వ తేదీలలో జరిగే ముక్కోటి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అవసరం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.పార్కింగ్ ఇతర సౌకర్యాలు కూడా పూర్తయ్యాయన్నారు.



పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ

నవతెలంగాణ-మద్దిరాల

మద్దిరాల పోలీస్‌స్టేషన్‌ను సూర్యాపేట డీఎస్పీ నాగభూషణ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పలు దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి మాట్లాడారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిం చాలని సూచించారు. డ్రగ్స్ రహిత మండలంగా చూడాలన్నారు. సంఘ విద్రోహకచర్యలు ఎవరు చేసినా.. ఎంతటి వారైనా కటినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఎంపీల సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం

నవతెలంగాణ-తుంగతుర్తి

లోక్‌సభలో డిసెంబర్ 13న చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై నిరసనకు దిగిన ఎంపీల సస్పెండ్ చేయడం అప్రజాస్వామికచర్యని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇండియా కూటమి పార్లమెంటులో ప్రశ్నిస్తే లోక్ సభ, రాజ్యసభ లలో ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమని కేంద్ర ప్రభుత్వ వైఖర్ని నిరసిస్తూ ఇండియా కూటమి ఈరోజు (శుక్రవారం) దేశవ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బిఎస్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు,మద్దెల బిక్షం, కృష్ణ, అక్కినపల్లి నరేష్, మైనార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, మామిడి నరేష్ ,వీరబోయిన మధు, షేక్ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

ఓడినా మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు బుద్ధి రాలేదు

- కాంగ్రెస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నాగయ్య

నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి నియోజకవర్గంలో చారిత్రాత్మకంగా 50వేల ఓట్లతేడాతో ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినప్పటికీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు బుద్ధి రాలేదని కాంగ్రెస్ నియోజక వర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొల్లెద్దు నాగయ్య అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్ల మాట్లాడారు.తుంగతుర్తి నియోజక వర్గంలో ఆరునెలలలో ఉపఎన్నికలు వస్తాయని కిశోరనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు.మాదిగ బిడ్డ సామేలు ఎమ్మెల్యేగా గెలిస్తే జీర్ణించుకోలేక ఇలా దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి మాటలు మళ్లీ ఒకసారి పునరావృతమైతే నియోజకవర్గంలో తిరగనీయమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏర్పుకొండసురేష్, ఎస్సీ సెల్ నాయకులు ఇరుగుకిరణ్, బత్తుల నాగమల్లు, నకిరేకంటి మధుసూదన్, బత్తుల వెంకటనర్సు, దేశపంగు ఎల్లయ్య, కొమ్ము గణేష్, వీరయ్య, ఇరుగు శ్యామ్, దేశపంగు మురళి తదితరులు పాల్గొన్నారు.



ఈ గది ఏ శాఖదో...

- కార్యాలయాలపై నేమ్ బోర్డుల ఏర్పాటులో నిర్లక్ష్యం
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- రెండో అంతస్తులో నేమ్‌బోర్డు లేని ఎక్సైజ్ శాఖ గది

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ ప్రారంభమై మూడు నెలలు గడుస్తోంది.కలెక్టరేట్‌లో 44 శాఖలకు గదులు కేటాయించారు.మూడు నెలల కిందే నూతన కలెక్టరేట్‌లోకి దాదాపు అన్ని శాఖల కార్యాలయాలు మారాయి.అయితే కొన్ని శాఖలకు నేటికి నేమ్ బోర్డులు ఏర్పాటు జరుగలేదు.కలెక్టరేట్‌లో జిల్లా అధికారులకు, సిబ్బందికి వేరువేరు చోట్ల గదులను కేటాయించడం, కేటాయించిన గదులకు కార్యాలయాలను సూచించేలా నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ఆ కార్యాలయాకు పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాల్సి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆలస్యం అవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.



మాదక ద్రవ్యాల రవాణాపై గట్టి నిఘా

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మాదకద్రవ్యాలపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపిందని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు.ఆత్మకూర్‌ఎస్ పోలీస్‌స్టేషన్ వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం ఆయన పోలీస్‌స్టేషన్‌కు విచ్చేశారు.రికార్డును పరిశీలించిన అనంతరం మాట్లాడారు. సమాజంలో నాటుసారా, మాదకద్రవ్యాల విక్రయాలు వినియోగం పెరిగిపోయిందన్నారు. వాటి నియంత్రణకు పోలీస్‌శాఖ గట్టి చర్యలు తీసుకోనుందని తెలిపారు.ఎక్కడైనా మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐ దస్తగిరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున హైస్కూల్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

నవతెలంగాణ-నూతనకల్

జాతీయ గణిత దినోత్సవం, శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని నాగార్జున హై స్కూల్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల చేత గణిత సంబంధిత ప్రయోగాత్మక పాటవాలను, గణిత సూత్రాలకు సంబంధించిన నిర్మాణ పట్టికలను, ప్రయోగపూర్వకంగా తయారు చేయించి ప్రదర్శింపజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్ర కోవిదులని,వారి మేధాశక్తిని, అపారమైన ప్రతిభను గురించి విద్యార్థులకు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యా యులు గుర్రం యాదగిరి గౌడ్,రాజేశ్వరి,బిక్కీ రామన్న,రమేష్,యశ్వంత్, వీరన్న, మథిన్,శ్రీలత,మౌనిక, రాజేశ్వరి,నవ్య,శృతి,సునీత, యాసిన్ ,విద్యార్థులు పాల్గొన్నారు.



పంట నమోదు సర్వే ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఆత్మకూర్‌ఎస్ మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి నమోదు చేయు పంట సర్వేను జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ సర్వేనెంబర్ల వారీగా రైతులు యాసంగి సాగు చేసిన వరి, వేరుశెనగ మొదలగు పంటల వివరాలు పక్కగా నమోదు చేయాలని సూచించారు.వరిపంటను ఏ పద్ధతిలో నాటు (వెదచల్లే పద్ధతి, డ్రమ్ సీడర్, నాటువేయడం) వేస్తున్న ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్యవ్యవసాయ విస్తరణఅధికారి బాలాజీ పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే ఐలయ్యను కలిసిన సీపీఐ(ఎం)నాయకులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని ఆయన నివాసం వద్ద శుక్రవారం సీపీఐ(ఎం) ఆలేరు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలబోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎంఎ.ఇక్బాల్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ మొరిగాడి రమేష్, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చేన్న రాజేష్, జిల్లా నాయకులు భువనగిరి గణేష్, వడ్డేమాన్, విప్లవ కుమార్, తదితరులు పాల్గొన్నారు

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, హామీ అమలు చేయాలని కోరుతూ ఎంపీపీ గందమల్ల అశోక్ ఆలేరు పట్టణంలో శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే అయిలయ్య దానికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, నాయకులు దూసరి మురళీధర్ పాల్గొన్నారు.



నియంతృత్వ మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించాలి



గుండాల

నవతెలంగాణ -గుండాల

పార్లమెంట్ లో భద్రత వైఫల్యం చెందిన ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రజా ప్రతినిధులను అప్రజాస్వామ్యంగా సభ నుండి సస్పెండ్ చేయడం దారుణమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం పార్లమెంటు నుండి విపక్షాల ఎంపీలను అప్రజాస్వామ్యంగా సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద మోడీ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆస్తులను బడా పెట్టుబడి దారులకు కట్టపెడుతూ ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసి,నియంతృత్వ విధానాలను అవలంభిస్తున్న మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.ప్రజాస్వామ్యయుతంగా ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులైన విపక్ష సభ్యులు లేకుండా నియంతలా చట్ట సభలలో చట్టాలు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,మెతుకు అంజయ్య,పిట్టల చంద్రయ్య,కందుకూరు నర్సింహ,కొంపల్లి గంగయ్య,గుండు లక్ష్మి,రేసు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో పొగబాంబు వేసిన విషయంలో ప్రభుత్వ భద్రత లోపాలను సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిరంకుశ ధోరణితో సమాధానం అడిగిన 143 మంది ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లాకమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాస్‌చారి, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు భావండ్లపల్లి స్వామి,



భువనగిరిరూరల్

ఎర్ర ఊషయ్య, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, ఎస్‌కె.మదార్, యుగంధర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, ఎమ్‌డి.ఖాసీమ్, శంకర్‌రెడ్డి, బాలరాజు, బండారు విక్రమ్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

భువనగిరిరూరల్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో అప్రజాస్వామికంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో 141 మంది ఇండియా కూటమి చెందిన ఎంపీలను సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన నిర్వహించారు. ఈ



చౌటుప్పల్

సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నిరంకుశ ప్రభుత్వం వారి నియంతృత పాలన కొనసాగిస్తూ పార్లమెంటుపై దాడి చేసిన సంఘటనపై మాట్లాడడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. జవాబు చెప్పాల్సింది పోయి తప్పించుకుంటున్న ప్రధాని నరేంద్ర మోడీ హెూం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు 141 మంది విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలను సస్పెన్షన్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశ చరిత్రలోనే ఇది బ్లాక్ డే అని దేశ ప్రజలంతా దీనిని గమనిస్తున్నారని రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో నియంత బిజెపి ప్రభుత్వానికి చమర గీతం పాడడానికి దేశ ప్రజలంతా సిద్ధమై ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఈరపాక నరసింహ దళిత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరి రాజు, పిట్టల బాలరాజ్, రఫీఉద్దీన్, గౌరీ, దాసరి మధు, దర్గాయి దేవేందర్, డాకురి ప్రకాష్, గ్యాస్ చిన్న కలియా నాగరాజు, సాల్వేర్ ఉపేందర్, కొండ శివకుమార్, నాగారం శంకర్, బట్టు మహేందర్, బర్రె క్రాంతి, కడారి నర్సింగరావు నువ్వుల రాజు, సాయి, సరగడ అమర్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం

నవతెలంగాణ - భువనగిరి

పెండింగ్ లో ఉన్న ఆశాల వేతనం వెంటనే ఇవ్వాలని, ఆశాల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం కోరారు. ఆశా యూనియన్ అధ్వర్యంలో శుక్రవారంజిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తుందనీ కార్మికులు ఎదురుచూస్తున్నారన్నారు. ఆశాలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలనీ,పెండింగ్లో ఉన్న వేతనం వెంటనే ఇవ్వాలని, నిమ్మోనియో సర్వే ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 29 వరకు ఉన్నందున ఆశాలు సబ్ సెంటర్ లకు రాలేరని,ఏ యన్ సి టార్గెట్స్ ఎత్తివేయాలనీ,టీబీ స్పూటం డబ్బాలను ఆశాలతో మోపించే



విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కర్ల వెంకటమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, జిల్లా కోశాధికారి పుష్ప,మండల అధ్యక్షురాలు పల్లేపాటి జ్యోతి,నాయకురాలు లింగ లక్ష్మి,కల్పన, మంగమ్మ, పూలమ్మ, సుజాత, మంజుల, శ్యామల ,కవిత, జానకి, సావిత్రి పాల్గొన్నారు.

వినాయకనగర్, సాయినగర్ కాలనీల నూతనకమిటీల ఎన్నిక

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులోని వినాయకనగర్, సాయినగర్ కాలనీల నూతనకమిటీలను శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కమ్మంపాటి నర్సింహగౌడ్, ప్రధానకార్యదర్శిగా నోముల రాజశేఖర్‌రెడ్డి, సుర్వి కిరణ్‌కుమార్, కోశాధికారిగా పంతంగి సోమరాజు, కార్యదర్శిగా సంగెం స్వామి, సహాయకార్యదర్శిగా ఎర్రోజు యజ్ఞమచారి, సాంస్కృతిక కార్యదర్శిగా బడేటి లింగస్వామిగౌడ్, గౌరవ అధ్యక్షునిగా బొంగు స్వామిగౌడ్, గౌరవ సలహాదారులుగా దేశగోని శ్రీశైలంగౌడ్, చామకూర యాదయ్య, నిమ్మల అర్జున్ ఎన్నికయ్యారు.



ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని 8వ వార్డుకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పాశం పెద్దశ్రీనివాస్ ఇటీవల మరణించాడు. పేద కుటుంబానికి అండగా కాంగ్రెస్‌పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రూ.33,500 నగదు, క్వింటాల్ బియ్యాన్ని శుక్రవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, లందగిరి యాదయ్య, పాశం శ్రీనివాస్, గుండెబోయిన రవికుమార్‌యాదవ్, గొడుగు లక్ష్మయ్య, బద్రి బాలరాజు, గోపనబోయిన మహేశ్, దొమ్మాటి దయాకర్‌రెడ్డి, బద్రి గాలయ్య, పాలెం సుమన్‌గౌడ్, పాశం రాజేశ్ పాల్గొన్నారు.

దివీస్ సహకారం ఎంతో అభినందనీయం

ఎంపీటీసీ తడక పారిజాత మోహన్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

దివీస్ సహకారం ఎంతో అభినందనీయమని ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ అన్నారు. శుక్రవారం మండలంలోని నేలపట్ల గ్రామంలో జిల్లా మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు దివిస్ యజమాన్యం ఆధ్వర్యంలో ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ చేతుల మీదుగా బ్యాగులు, షూలు పంపిణీచేశారు. అనంతరం స్కూల్ పిల్లలకు డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.పిల్లలకు మందులు,న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ దివీస్ లేబరేటరీస్ యజమాన్యం చేస్తున్న అభివృద్ధి పనులు ఉపయోగపడు తున్నాయన్నారు. గ్రామంలో నిర్మించిన గ్రంథాలయం భవనం త్వరలో ప్రారంభించి ప్రజలకు అందుబాటు లోకి తెస్తామని అన్నారు.ఈ కార్యక మంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు,సాయికృష్ణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన మైనార్టీ నాయకులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

హైదరాబాద్‌లోని మాజీ మంత్రి షబ్బీర్ అలీ నివాసంలో శుక్రవారం జిల్లా మైనార్టీనాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి మాజహర్, మాజీ మునిసిపల్ కో-ఆప్షన్ మెంబర్ ఎం డి అబేద్ అలీ, మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం డి లయిక్ అహ్మద్ , సయ్యద్ అదిల్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే పోరాటం చేయాలి

మాజీఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ ప్రభుత్వము శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలుపరచాలని, లేనియెడల బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాక్షేత్రంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారంబీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ గారు, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , మున్సిపల్ చైర్మన్



ఎన్నబోయిన ఆంజనేయులు , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మాజీ అధ్యక్షులు గోమార సుధాకర్ రెడ్డి పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

భువనగిరి ఎమ్మెల్యేను కలిసిన వడాయిగూడెం నాయకులు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని వడాయి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదమును అందజేశారు. గ్రామానికి రావాల్సిందిగా ఎమ్మెల్యేను కోరగా, ఎమ్మెల్యే త్వరలోనే గ్రామాన్ని సందర్శించనునట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో చుక్కల పెద్ద శంకర్ యాదవ్, శెట్టి గోపాల్ యాదవ్, రసాల రాజు యాదవ్, సాగర్ గౌడ్ లు ఉన్నారు.

ఆంజనేయ స్వామి గుడికి విరాళం అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని సోలిపేట గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గుడి నిర్మాణ కోసం రూ.90,116 విరాళంగా సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిర్ల రాజేశ్వర్ యాదవ్ ,మాజీ ఎంపీటీసీ మాంధాల రామస్వామి, చిలువేరు నారాయణరెడ్డి ,గోల్పల్లి పోచమ్మ రెడ్డి, పుడురి ఆంజనేయులు, గూడసింహారెడ్డి ,తాళ్ల రవీందర్ రెడ్డి ,చీర్ల రాజు జూపల్లి ,సురేష్, కరుణాకర్, బాబు, పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా

నవతెలంగాణ-బీబీనగర్

మండల అభివృద్ధిపై ప్రతి మూడు మాసాలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు డుమ్మా కొట్టడంతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించాల్సిన సమావేశం అర్ధాంతరంగా మధ్యాహ్నం సమయానికి ముగిసినట్టు ఎంపీడీవో శ్రీవాణి ప్రకటించారు. దీంతో సమావేశం ప్రారంభమైన నుండి అభివృద్ధి పై చర్చించాల్సిన సమయానికి ప్రజాప్రతినిధులు కూడా సగానికి తక్కువ హాజరయ్యారు. దీంతో అభివృద్ధి పై చర్చించాల్సిన అధికారులు అటు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశం ముగిసింది. సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిదులు హాజరు కాకపోవడానికి ప్రధాన కారణం రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓటమిపాలై కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఒకటి కాగ, మండలంలో 34 గ్రామ పంచాయతీలకు గాను మెజార్టీ సర్పంచులు అంతా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే అలాగే ఎంపీటీసీలు కూడా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే దినికి తోడు భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే సీటును కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో ఒకింత బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నిస్సహాయానికి గురైనట్లు వినికిడి. దీంతో చేసేది ఏమీ లేక ప్రజాప్రతినిధులు సభకు హాజరు కాలేకపోయినట్లు స్థానిక నాయకులు వాపోయారు.

ఎమ్మెల్యే ఐలయ్యకు సన్మానం

ఆలేరుటౌన్: ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్యను ఆయన నివాసం వద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆలేరు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పూలబోకే అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిఎస్ డైరెక్టర్ కె సాగర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్ , ఐఎన్టియుసి జిల్లా నాయకులు , ఎగ్గిడి మల్లయ్య, నాయకులు ఎగ్గిడి శ్రీశైలం, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, జూకంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

సురుపంగా ప్రకాష్‌కు పరామర్శ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని నమత్ పల్లి గ్రామానికి చెందిన ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షుడు సురుపంగా ప్రకాష్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా శుక్రవారం ఆ సంఘం నాయకులు పరామర్శించి రూ.7వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ జిల్లా కోశాధికారి వనం ఉపేందర్ ,జిల్లా మహిళ కన్వీనర్ కొత్త లలిత,జిల్లా కమిటీ సభ్యులు జోకు స్వామి , జంగయ్య పాల్గొన్నారు.



న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేశంలోని న్యాయవాదుల రక్షణ కోసం పాలక ప్రభుత్వాలు నూతన చట్టాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి. భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య న్యాయవాదులకు పిలుపునిచ్చారు. శుక్రవారం న్యాయవాదులతో కలిసి జాతీయ మహాసభ కూడా ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయస్థానం సముదాయం సమీపంలో డిసెంబర్ 28 నుండి 30 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోలకత్త పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు కాలంలో న్యాయవాదుల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించి న్యాయవాదులపై నిత్యం జరిగే దాడుల నివారణ కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పారునంది రవికుమార్. తోటకూరి రాజు. కలకోట మురళీకృష్ణ. వలిగొండ విజయరాజు. శ్రీహరికృష్ణ, కే సిద్దులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన పాఠశాల, గ్రీన్‌గ్రోవ్, ట్రినిటీ, కృష్ణవేణి విద్యాసంస్థల్లో శుక్రవారం భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చందన పాఠశాలలో విద్యార్థులు గణితానికి సంబంధించిన ప్రయోగాత్మక నమూనాలు ప్రదర్శించారు. గ్రీన్‌గ్రోవ్‌లో విద్యార్థులు గణిత శాస్త్రాన్ని తేలిక పద్ధతుల్లో నేర్చుకునే విధానాన్ని పరికరాల ద్వారా వివరించారు. ట్రినిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గణితంలో ప్రతిభను కనబర్చుతూ రామానుజన్ అంత గొప్పగా ఎదగాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.



చౌటుప్పల్

ఈ కార్యక్రమంలో చందన పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, ట్రినిటీ పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, గ్రీన్‌గ్రోవ్ పాఠశాల చైర్మన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ గుత్తా గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రామన్నపేట

వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ లో మాథెమాటిక్స్ డే

రామన్నపేట: మండల కేంద్రంలోని వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ లో మాథెమాటిక్స్ డే, ప్రీప్రైమరీ పిల్లల ఫ్రూట్ కార్నివాల్ ను శుక్రవారం మాథెమాటిక్స్ డే సందర్భంగా



చౌటుప్పల్

ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులచే చేయబడిన మాథెమాటిక్స్ ప్రదర్శనలు చూపురులను ఆకర్షించాయి. అలాగే ప్రీప్రైమరీ పిల్లలు వివిధ రకాలైన పండ్లను ప్రదర్శిస్తూ వాటి ఉపయోగాలను వాటిలో లభించే పోషకాల గురించి చక్కగా వివరించి అందరిని ఆకట్టుకున్నారు. అంతకుముందు పాఠశాల వ్యవస్థాపకులైన తిరుగుడు మమతా మల్లికార్జున్ గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాథెమాటిక్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు గణిత శాస్త్రం ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. పిల్లలకు చదువుతో పాటు ప్రయోగాత్మకమైన కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం ద్వారా నైపుణ్యాన్ని పెంపొందిచడమే మా పాఠశాల ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీనివాస రామానుజన్ హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

భువనగిరిరూరల్ : మండలంలోని వడపర్తి గ్రామంలోని శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గణిత దినోత్సవం, 12వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వడపర్తి గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు మాట్లాడారు. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుందని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు వినోదాన్ని అందించడమే కాకుండా మంచి సందేశాన్ని ఇచ్చారని కొనియాడారు. . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బిలి మనమ్మ, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు, డైరెక్టర్లు శ్రీశైలం, రాజకుమార్ , విద్యార్థుల తల్లిదండ్రులు, వార్డు సభ్యులు , గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భువనగిరిరూరల్

సాధన ఉన్నత పాఠశాలలో ..

భువనగిరి : స్థానిక భువనగిరి సాధన ఉన్నత పాఠశాలలో గణితమాంత్రికుడు అయినా శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ జిట్టా ధనాపరెడ్డి కరస్పాండెంట్ సంగీత శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి గణిత దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల చేత తయారు చేయబడిన గణిత నమూనాలతో ప్రదర్శనలకు ఏర్పాటు చేసి మిగతా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ధనాపరెడ్డి మాట్లాడుతూ గణితంలోని కఠిన సమస్యలను ఈ నమూనాల ద్వారా సులభంగా అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు



భువనగిరి

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామానుజన్ నెంబర్ 1729 ఆకారంలో పిల్లలు ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులను సన్మానించుకున్నారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు మలిపెద్ది వెంకటరెడ్డి మాట్లాడుతూ గణితంలోని రేఖాగణిత సమస్యలకు సిద్ధాంతాలకు సులభ పద్ధతులు వివరించారు. విద్యార్థులకు నిర్వహించిన ఐఐటి ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తోటి గణిత ఉపాధ్యాయులు స్వప్న, రవి, భవాని, ముస్తఫా, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం-దేశాన్ని రక్షించుకుందాం

నవతెలంగాణ-నాంపల్లి



భారత ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుదాం, మోడీ విషకౌగిలి నుండి దేశాన్ని రక్షించుకుందామని వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. దేశంలో అప్రజాస్వామ్యంగా పార్లమెంట్ లో 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయటాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఇండియా కూటమి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సీపీఐమండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఊరుపక్క వెంకటయ్య, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు కొమ్ము లక్ష్మయ్య, పాల్గొన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహద పడుతుంది

నవతెలంగాణ-పెద్దవూర



ఆత్మ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని జెడ్‌పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు చీదెల్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో మాస్టర్ నరహరి కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరాటే నిర్వహణను పరిశీలించి మాట్లాడారు. పాఠశాలలో 8,9,10 తరగతి 30 మంది విద్యార్థుల బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కాంపీటేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ లో బ్రౌన్, ఆరెంజ్, ఎల్లో వంటి విభాగాల్లో విద్యార్థులకు శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారులు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారేం రవీందర్, రేపాల అశోక్, గౌసోద్దీన్, మేదరి దేవేందర్ గ్రామస్థులు వున్నారు.

కేంద్ర ప్రభుత్వ పాసిస్టు విధానాలను ఎండగట్టాలి

- పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం దారుణం
- ఈ ఘటనలను యావత్ ప్రజానికం ఖండించాలి
- వామపక్ష పార్టీల నేతలు



నల్గొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ పాసిస్టు విధానాలను ఎండగట్టాలని

నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా లోక్ సభ, రాజ్యసభలో పార్లమెంటు సభ్యులను 146 మందిని సస్పెండ్ చేయడానికి నిరసిస్తూ శుక్రవారం నిరసన కార్యక్రమాని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్ లు మాట్లాడుతూ బిజెపి ఎంపీల పాసులతో పార్లమెంటులోకి జొరబడి పొగ బాంబు లను వేసి నిరసన తెలుపడం జరిగిందని, అదేవిధంగా పార్లమెంటు బయట కూడా నిరసన తెలుపడం, దీనిపైన సమగ్ర విచారణ జరపాలని పార్లమెంటు భవనానికి భద్రత లేదని, ఈ భద్రత కల్పించాలని ఇండియా కూటమి సభ్యులు కాంగ్రెస్, వామపక్షాలు ఇతర పార్టీల సభ్యులు ప్రశ్నించినందుకు రాజ్యసభలో, లోక్ సభలల నుండి 146 మంది ప్రతిపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం దారుణమైన విషయం అన్నారు. శీతాకాల సమావేశాల వరకు సస్పెండ్ చేస్తున్నట్టుగా స్పీకర్ ప్రకటించడం అన్యాయమని చెప్పారు. ఎవరైతే పార్లమెంటులోకి పోవడానికి అనుమతి ఇచ్చి పాసులు ఇచ్చి పంపించారో వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. బిజెపి ఎంపీల పాసులు వారికి ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఆ పార్లమెంటు సభ్యుడిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు భద్రతకు ముప్పు వాటిల్లేల చేసిన వ్యక్తిని వదిలిపెట్టి, ప్రశ్నించిన వాళ్లను 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని పేర్కొన్నారు. భద్రత, రాజ్యం, దేశభక్తి గురించి గొప్ప మాటలు మాట్లాడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాని, హోం మినిస్టర్ అమిత్ షా గాని కనీసం భద్రతపై నోరువిప్పడం లేదని విమర్శించారు. అంటే బిజెపి ఎంపీలు చేస్తేనేమో తప్పు కాదు.

వారు చేసిన తప్పును తప్పని అన్నందుకు సస్పెండ్ చేస్తారా? ఇది ఎక్కడి ప్రజాస్వామ్యం? అని ప్రశ్నించారు. ఈ నియంతృత్వ ధోరణిని ప్రజలు, ప్రజాతంత్ర వాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సీ హెచ్. లక్ష్మి నారాయణ, ఎండి.సలీమ్, లోడంగి శ్రవణ్ కుమార్, పి.నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ మల్లం మహేష్, విశ్వనాదుల లెనిన్, శంకర్, నల్పరాజు సైదులు, కొండ ఎంకన్న, బొల్లు రవీంద్ర కుమార్, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, మధుసూదన్ రెడ్డి, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణ రెడ్డి**

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరు వెంకటరమణారెడ్డి సస్పెండ్ చేసిన 146 మంది పార్లమెంటు సభ్యుల్ని తక్షణమే తిరిగి తీసుకోవాలని ఇండియా కూటమి పిలుపులో భాగంగా స్థానిక తిప్పర్తి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంనీ ప్రజా సమస్యల పైన ప్రశ్నిస్తున్న 146 మంది పార్లమెంటు సభ్యుల్ని సస్పెండ్ చేయడం దురదృష్టకరమని అన్నారు. ప్రజా సమస్యలను అవినీతిని ఎత్తి చూపే ఎంపీలను సస్పెండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీతిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, మండల కమిటీ సభ్యులు



తిప్పర్తి...

దొంగరి వెంకన్న , జంజరాల ఉమా, సిపిఎం తిప్పర్తి మండల నాయకులు గోవర్ధన్ రెడ్డి, తౌడోజు శంకరాచారి, మైల సైదులు, శరత్ మహిళా సంఘం నాయకురాలు భార్గవి, డివైఎఫ్ఐ నాయకులు దొంగరి నవీను రాజు, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : పార్లమెంట్ లో భద్రతా వైఫల్యం పై ప్రశ్నించిన విపక్షాల ఎంపీలను సస్పెండ్ చేయడం విచారకరమనిసీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక కనక దుర్గ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఒకేసారి ఇంత మంది పార్ల మెంటు సభ్యులను సస్పెండ్ చేసి మో డీ ప్రభుత్వం ప్రజా స్వామ్య వ్యవస్థ ను అవహేళన చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, చిట్యాల మండల పార్టీ రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, గుడిసె



చిట్యాలటౌన్..

లక్ష్మీనారాయణ, కల్లూరి కుమార స్వామి, మేడి సుగుణమ్మ,ఐతరాజు యాదయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు లోడె విష్ణుమూర్తి, జిట్ట స్వామి,దుర్గేష్,పాల బాలనర్సమ్మ, ఇందిర, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్లో ఎంపీల గొంతు నొక్కుతున్న మోడీ ప్రభుత్వం

నల్లగొండటౌన్: పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడనీయకుండా మోడీ ప్రభుత్వం ఎంపీల గొంతు నొక్కుతుందని డీసీసీఅధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఇండియా కూటమికి చెందిన ఎంపీలను మోదీ ప్రభుత్వం పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం నల్గొండలో సేవ్ డెమోక్రసీ పేరుతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నివాసం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి రోడ్డుపై నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లా డుతూ మో డీ ప్రభుత్వం పార్ల మెంట్లో ఎంపీలను అడిగే హక్కు లేకు



నల్లగొండటౌన్...

ండా సస్పె ండ్ చేసి ందని ధ్వ జమె త్తారు. ఈ కార్యక్ర మంలో తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమే ష్, కౌన్సిలర్లు కేసాని వేణు గోపాల్ రెడ్డి, సయ్యద్ సమద్, బాబా, గడిగ శ్రీనివాస్, బుర్రి రజిత యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందడి శ్రీనివాస్ రెడ్డి, బీరం కరుణాకర్ రెడ్డి, గురిజ వెంకన్న, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, మామిడి కార్తీక్, రుద్రాక్ష వెంకన్న, కిన్నెర అంజి, ఇటికాల శ్రీనివాస్, జానీ యాదవ్, బాబా, చింత యాదగిరి, సహదేవ్, ఏడుదొడ్ల వెంకట్ రామ్ రెడ్డి ,వడ్డేపల్లి కాశీరాం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులో బందుకు ఏకగ్రీవంగా తీర్మానం

నవతెలంగాణ-మునుగోడు



గ్రామాలలో గల్లికి ఒకటి రెండు బెల్ట్ షాపులు ఉండడంతో యువత మద్యానికి బానిసై కుటుంబాలకు అండగా ఉండాల్సిన యువకులు అనారోగ్యానికి గురై మద్యాంతరంగా ప్రాణాలను కోల్పోతున్నారని బెల్టుషాపుల నియంత్రణపై ప్రభుత్వ నిర్ణయానికి ముందే మునుగోడు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులను తొలగించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోలీస్ , ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశించడం హర్షనీయమని చీకటి మామిడి గ్రామ సర్పంచ్ తాటికొండ సంతోష సైదులు అన్నారు శుక్రవారం మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన గ్రామస్తులు బెల్టు షాపులో బందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేసి గ్రామస్తులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష సైదులు మాట్లాడుతూ గ్రామాలలో అడుగడుగునా బెల్ట్ షాపులు ఉండడంతో రాత్రి పగలు తేడా లేకుండా మద్యం దొరకడంతో మద్యానికి బానిసైన ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాలలో , అనారోగ్యానికి గురై ప్రాణాలను కోల్పోయి కుటుంబాలకు దూరం అవడం బాధాకరమని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య , ఏరుకొండ శ్రీరాములు, అనంత శ్రీను , బోయపల్లి గీత , పగిళ్ల నగేష్ , మారగొని నరసింహ , మాధగోని రాములు , జీడిమడ్ల ధర్మయ్య , రడం ఎంకన్న , ఒగ్గు అశోకు , వీరయ్య తదితరులు ఉన్నారు.

సేవాలాల్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

సేవాలాల్ జయంతి రోజైనా ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథనాయక్, కౌన్సిలర్ లావూరి రవినాయక్, బంజారా సంఘం జిల్లా నాయకులు మాన్య నాయక్,సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు దీరావత్ మోహన్ నాయక్ లు కోరారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు అతి పవిత్రంగా జరుపుకునే సేవలాల్ పండుగ ఉత్సవంలో భారీ ఎత్తున పాల్గొనేందుకు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో అజ్మీర, రాంబాబు, లావూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కృషి,అంకితభావం ఉంటే ఏదైనా సాధ్యమే

నవతెలంగాణ-పెద్దవూర



కృషి,శ్రమ, అంకితభావాన్ని నమ్ముకున్న వారికి సాధ్యం కానిది ఏదీ లేదు అని నిరూపించింది నిహారిక తాను చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు తన కలలను నిజం చేసుకుంది. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పులిచర్ల జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువు కుంటున్న నిహారిక అండర్- 14 కబడ్డీ విభాగం లో రాష్ట్ర స్థాయిలో నల్గొండ జిల్లా లో జరిగిన జోనల్ స్థాయి లో పోటీలలో జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధయులు సుదర్శన్, పిఈటలచ్చయ్య, సిఆర్ పిదుబ్బ పరమేష్,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రి హర్షము వ్యక్తం చేశారు.

మీ విలువైన సమయాన్ని ఒక్కరోజు కేటాయించండి

నవతెలంగాణ-పెద్దవూర



మీ విలువైన సమయాన్ని ఒక్క రోజు కేటాయించి చట్టాలపై, హక్కులపై మరింత విజ్ఞానాన్ని పెంచు కోవాలని సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపాక అధ్యక్షులు యారమాద కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ వ్యక్తిగత జీవితంలో ఎన్నో పనుల కొరకు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళినప్పుడు పనుల్లో జాప్యం,పనులు చెయ్యకుండా కారణాలు చెప్పకుండా కాలయాపన చేయడం, తిరస్కరించడం,వంటివి జరుగుతాయని అన్నారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకుంటే అన్ని అర్హతలు గల మీకు కాకుండా తనకు నచ్చిన అర్హతలు లేని వారిని ఎంపిక చేయడం కూడా జరుగుతుందన్నారు.మన వ్యక్తిగత సమస్యలు, ప్రజా సమస్యలు పరిష్కరించుకునే విధానం, మార్గాలు పై సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో జనవరి 7 ఆదివారం రోజునా హైద్రాబాద్ లో ఉదయం ప్రముఖులతో శిక్షణ తరగతి, 10గంటలనుండి 1 గంటవరకు,మధ్యానం 3గంటలనుంచి 5 వరకుఉంటుందని తెలిపారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్, మెటీరియల్, ఐడి కార్డు ప్రముఖుల చేతుల మీదుగా ఇవ్వబడునని చెప్పారు. తప్పకుండా ఆహ్వానిస్తున్నామన్నారు. దీనిలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు డిసెంబర్ 25 తేదీ లోపు 200 రూపాయలు సభ్యత్వ రుసుము చెల్లించాలని తెలిపారు.సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే శిక్షణ కు అనుమతి వుండునని తెలిపారు. ఐడికార్డు కొరకు కలర్ పాస్ ఫొటో,పోస్టల్ అడ్రస్ డేట్ ఆఫ్ బర్త్, పిన్కోడ్ నంబర్,సెల్ నంబర్, పంపించాలన్నారు. సభ్యత్వ రుసుము రూ.200 ను గూగుల్ పే, లేదా ఫోన్ పే గల ఈ నెంబర్ 99496 49766 పే చేయాలని తెలిపారు.

కేంద్ర పథకాల ఖర్చుల వివరాలు తెలియచేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ మండల పరిధిలో గల 48 గ్రామపంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణం, డంపింగ్‌యార్డులు, నర్సరీల పెంపకానికి అయ్యే నిధుల మొత్తం ఖర్చుల గురించి సక్రమంగా తెలియచేయాలని గిరిజన మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రాజశేఖర్, దళిత మోర్చ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పరంగి శ్యామ్‌కుమార్‌లు కోరారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మీకి వారు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కేంద్ర నిధులతో గ్రామాల్లో గత 70- 80 సంవత్సరాల కాలం నుంచి జరిగిన అభివృద్ధి ఈ పది సంవత్సరాల కాలంలో మోడికి ప్రభుత్వం గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని తలపిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి మెరావత్ విజయ్, మండల ఉపాధ్యక్షుడు డి.రమేష్‌నాయక్, బాలునాయక్, సుబ్రహ్మణ్యం, ప్రసాద్‌నాయక్, లింగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-చండూరు



స్థానిక డాన్ బాస్కో జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ జీసస్ పుట్టుక ప్రపంచానికి ప్రేమను పంచినది అని ఈ క్రిస్మస్ ప్రజలందరి జీవితాలలో సంతోషాన్ని నింపుతుందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ బాలశౌరి రెడ్డి మాట్లాడుతూ జీసస్ జననం ప్రపంచానికి వెలుగు ఆనందాన్ని పెంచింది అని భగవంతుడు మన మానవుడిగా జన్మించి ప్రజలకు ప్రేమ సంతోషాలను పంచాడని ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో సంతోషాలను నింపుతుందని చెప్పారు. ఈ సందర్భంగా శాంతా క్లాస్ ప్రత్యేక ఆకర్షణగా కార్యక్రమంలో అలరించారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆట పాలతో అలరించారు. అనంతరం విద్యార్థులందరికీ స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమేష్, వినోద్ కుమార్, నరసింహ చారి, శ్రీనివాస్, కిరణ్ కుమార్ కృష్ణయ్య, మహమ్మద్, నాని, అన్విత్, అనిత, మాధురి, సోమేశ్వరి రజిత పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహకాలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా లైఫ్ హిస్టరీ ఆఫ్ జీసస్ అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్, క్లబ్ కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నెమరుగొమ్ముల సూర్యచంద్రరావు, డిస్టిక్ కమిటీ చైర్మన్ లు బొల్లం శోభా కృష్ణమూర్తి, నెమరుగొమ్ముల రామ్మోహన్ రావు, దేశగాని రాజశేఖర్ , చర్చి ఫాదర్ జోసఫ్, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలీషా, సిస్టర్ జనని ఉపాధ్యాయులు, క్లబ్బు సభ్యులు పాల్గొన్నారు.

నిజజీవితం గణితం కీలకం


- ఎంజి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య
- చొల్లేటి గోపాల్ రెడ్డి
- మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



నార్కట్‌పల్లి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మానవ నిజ జీవితంలో గణితం కీలక పాత్ర పోషిస్తుందని ఎంజి యూనివర్సిటీ ఉపకుల పతి ఆచార్య. చొల్లేటి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ, గణిత శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని "జాతీయ గణిత దినోత్సవమును గణిత విభాగ అధిపతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గణితం భౌతిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, వాణిజ్యశాస్త్రం, ఇతర రంగాలలో గణితం ఇమిడి ఉందని అన్నారు విద్యార్థులకు, అధ్యాపకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. శ్రీనివాస రామానుజ జయంతి సందర్భంగా జాతీయ గణిత ఉత్సవంలో పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు బహుమతులు ప్రధానం చేశారు. శ్రీనివాస రామానుజన్ గణితానికి చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని



నకిరేకల్

సూచించారు. ఈ సందర్భంగా సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. అన్నపూర్ణ ఆర్ఎస్ బుట్టి మాట్లాడుతూ సకల శాస్త్రాలకు గణితం తలమానికమని, మానవుని మనుగడ గణితశాస్త్రంతో ముడిపడి ఉందని అన్నారు. గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి మద్దిలేటి విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో గణితం మీద ఉండే భయాన్ని, అపోహలను తొలగించి గణితం వైపు విద్యార్థి దశ నుండే ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా శ్రీనివాస రామానుజన్ చరిత్ర ఆధారంగా తీసిన చిత్రం" ద మాన్ ఊ నోస్ ఇన్ఫినిటీ " ని తప్పకుండా పాఠశాలలు, విద్యాలయాల్లో ప్రదర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డాక్టర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి శ్రీనివాస రామానుజన్ జ్ఞాపకం చేసుకొని క్రమశిక్షణతో తన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్. హైమావతి, డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ కిరణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌పీఆర్‌లో రామానుజన్ జయంతి

నకిరేకల్: నకిరేకల్ పట్టణంలోని ఎస్‌పీఆర్ పాఠశాలలో రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గణిత చార్టులు, పట్టికలు తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విజినరీ శ్రీపతి రెడ్డి, చైర్మన్ కర్ణాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బి కన్నయ్య గౌడ్, పాఠశాల డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండలం నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా.. జాతీయ గణిత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రామ్మోహన్, గణిత ఉపాధ్యాయులు దాసరి శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగాయి. ఉపాధ్యాయులు డాక్టర్ సీనయ్య, మల్లిఖార్జున్, రవినా, అప్రోచ్, ధర్మేందర్ రెడ్డి, విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అందమైన గణిత రంగోలి, విద్యార్థులు కృత్యాలు, ప్రయోగాలు ప్రదర్శించారు. వ్యాసరచన డ్రాయింగ్, పాటలు, ఉపన్యాసాలు, స్కిట్స్, డ్యాన్స్ ప్రొగ్రామ్స్ నిర్వహించారు.

చండూరు : జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు శుక్రవారం శ్రీనివాస రామానుజన్ ఫోటోకు పూలమాలలు వేసి, ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠిన పేదరికం అనుభవించిన శ్రీనివాస రామానుజన్ ఏనాడు లెక్కల్ని మాత్రం వదల్లేదని, ప్రతిక్షణం వాటిని ఆలోచిస్తూ, వాటిని చేస్తూ.. అదే జీవితంగా మలుచుకున్నారని తెలిపారు. గణితం అన్ని శాస్త్రాలకు జనని వంటిదని, అందుకే దాన్ని సైన్స్ లకు మహారాణిగా పిలుస్తారని తెలిపారు. గణితం లేకుండా ఈనాటి ప్రపంచం ఒక్క అడుగైన ముందుకు వేయలేదని, దైనందిన సమస్యలకు పరిష్కారం కనుక్కోవడానికి శాస్త్ర సాంకేతిక పరిశోధనలు ఉపకరిస్తున్నాయని, ఆ పరిశోధనలకు గణితమే పునాది అని తెలిపారు. తదుపరి విద్యార్థులకు గణిత అంశాలపై క్విజ్ పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ మూర్తి, వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హాలియా : స్థానిక టైం పాఠశాలలో గణితశాస్త్ర పండితుడు



హాలియా...

శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కత్తి కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



మిర్యాలగూడ రూరల్...

మాట్లాడుతూ రామానుజన్ గణితశాస్త్ర మేధస్సును గురించి విద్యార్థులకు వివరించారు. ఈ నాడు సమాజంలో ప్రతి విషయం గణితంతో ముడిపడి ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : పట్టణంలోని బకల్‌వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, పాఠశాల గణిత ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే మ్యాథమెటిక్స్ ఫార్ములాలు, ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. మ్యాథమెటిక్స్ ఫార్ములాలతో అమ్మాయిలతో ముగ్గుల పోటీలు, మ్యాథ్స్ క్విజ్ పోటీలు నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి మేధావులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, గణిత ఉపాధ్యాయులు పద్మావతి, చిన్నయ్య ,బారెడ్డి శ్రీనివాసరెడ్డి, సిహెచ్ వెంకటేశం, కె.శ్రీనివాస్, సైదులాబ్నాయక్, డి.వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

జాతీయ గణిత దినోత్సవాన్ని మండలంలోని యాద్గార్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లావూరి బాలు మాట్లాడుతూ



కొండమల్లేపల్లి...

గణితంలో శ్రీనివాస రామానుజన్ చేసిన కృషిని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు నర్సిరెడ్డి, శ్రీశైలం, సయ్యద్‌బాబా, తనీష్‌కుమార్, ప్రశాంతి, శైలజ, ఇందిరా, మహేశ్వర్, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : గణిత శాస్త్రవేత్త పితామహుడు అయినటువంటి శ్రీ శ్రీ నివాస రామానుజన్ గారి యొక్క జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలను శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పాఠశాలలో వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీపతిరావు, ఎబినైజర్,లక్ష్మయ్య, నాగేంద్రమ్మ, కొర్రా లోకియానాయక్, ఎస్ సీనయ్య, జగదీష్, దేవకుమార్ ,నల్ల నరసింహ ,అశోక్‌కుమార్, సరస్వతి ,మంజుల, నర్సింహాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శనివారం | డిసెంబర్ 23, 2023 | www.navatelangana.com

ఓవైసీ వెంటనే క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

తెలంగాణ అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణని మొదటిసారి గెలిచిన బచ్చా అని సంబోధించి అవమానించిన మజ్లీస్ పార్టీ నేత అక్బరుద్దీన్ ఓవైసీ వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎస్సి విభాగం జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతూ నూతనంగా శాసనసభకు వచ్చిన దళిత జాతికి చెందిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని పట్టుకొని బచ్చా అని సంబోధిస్తూ అవమానపరచడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాబోవు అన్ని ఎన్నికల్లో ఎంఐఎం పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నరసింహ,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్,సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పిట్టల బాలరాజ్, కొల్లూరి రాజు, సిరికొండ శివకుమార్, గ్యాస్ చిన్నా, కాల్య నాగరాజు, డాకూరి ప్రకాష్ లు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-హాలియా

ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక లక్ష్మీనరసింహస్వామి గార్డెన్స్‌లో క్రిస్మస్‌ను పురస్కరించుకొని ప్రభుత్వం తరఫున నిరుపేదలకు దుస్తుల పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు క్రిస్మస్ కి దుస్తుల పంపిణీ చేసి మైనారిటీ క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం అధికారులతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు తదనంతరం క్రిస్మస్ విందును ఆయన ప్రారంభించారు. క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్క క్రిస్టియన్ మైనారిటీ సోదరులు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు.జిల్లా మైనారిటీ అధికారి రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు కోటిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మెన్ ఇరిగి పెద్దులు, అనుముల ఎంపీపీ సుమతి పురుషోత్తం,తిరుమలగిరి(సాగర్)ఎంపీపీ భగవాన్‌నాయక్,పెద్దవూర ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, త్రిపురారం ఎంపీపీ అనుముల పాండ్రమ్మ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతి భాస్కర్‌నాయక్, హాలియా పట్టణ మున్సిపల్ కౌన్సిలర్స్, మాజీ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మల్గి రెడ్డి లింగారెడ్డి పాల్గొన్నారు.

రేషన్ కార్డుల సమస్య తీరుతుందా..?

- కొత్త కార్డుల కోసం..కోటి ఆశలు
- 2018 నుంచి తెరుచుకోని వెబ్‌సైట్
- మార్పులు,చేర్పులు చేసుకున్న వారికి శూన్యం
- జిల్లాలో 28,386 దరఖాస్తులు పెండింగ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అధికారంలోకి వస్తే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించడం. రేషన్ కార్డులతో అనుసంధానమైన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ10 లక్షలకు పెంచి చేయూత పథకానికి



ఇటీవల శ్రీకారం చుట్టడంతో కొత్త సర్కారుపై సామాన్యమధ్య తరగతి కుటుంబాలు ఆశలు పెట్టుకున్నాయి. ఇప్పటికే కొత్త రేషన్ కార్డులు జారీకాక, కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం లేక వేలాది మంది ఉచిత రేషన్ తో పాటు ఆరోగ్యశ్రీ సేవలకు దూరమవుతున్నారు.

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది.ఏడేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. అప్పట్లో చేర్పులకు అవకాశం ఉండటంతో 2018 నుంచి పిల్లల పేర్లను రేషన్ కార్డులో చేర్చుకునేందుకు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్నా,వాటికి ఇంకా అనుమతి లభించలేదు. జిల్లాలో సుమారు 3900 మంది చేర్పులు, మార్పుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారి పరిస్థితి కూడా అదే విధంగా ఉంది.

జిల్లాలో 610 రేషన్‌షాపులు

జిల్లాలో 610 రేషన్ పులున్నాయి.వీటి పరిధిలో మొత్తం 19,826 అంత్యోదయ, 3,04,363 ఆహారభద్రత, 36 అన్నపూర్ణ రేషన్ కార్డులున్నాయి. వీరికి 59.51.351 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతి నెలా అంద జేస్తున్నారు.2021 నుంచి వివిధ మండలాల నుంచి 24,487 దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో అనేక మంది వివిధ కారణాల రిత్యా కార్డులు రద్దైన వారు కూడా ఉన్నారు.వీరు కూడా మళ్లీమళ్లీ ధరకాస్తు చేసుకున్నారు.కార్డులు కలిగిన వారికి ప్రభుత్వం ప్రతి నెల ఆరు కిలోల చొప్పున రూపాయి కిలో బియ్యం తొలుత ఇవ్వగా.కరోనా ప్రభావంతో మూడేండ్లుగా బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తోంది. కొత్తగా పెండ్లి చేసుకున్న వారికి కార్డులు ఇవ్వకపోవడం.పుట్టిన పిల్లల పేర్లను కార్డులో చేర్చే అవకాశం ఇచ్చిన వాటికి ఆమోదం లభించక జిల్లాలో వేలాది మంది ఉచిత బియ్యం పొందలేకపోతున్నారు.

పెండింగ్‌లో 28,387 దరఖాస్తులు

జిల్లాలో 23 పట్టణ,గ్రామీణ మండలాలున్నాయి. వీటి పరిధిలోని 2021 ఫిబ్రవరి మాసం వరకు పేదలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది.అధరాల అధికారులు ఆ సందర్భంగా ఫిల్టర్ చేశారు. కానీ కార్డుల జారీని మాత్రం చేయలేదు. ఆ సందర్భంగా జిల్లాలో మొత్తం 28,387 మంది నూతనంగా రేషన్ కార్డుల కోసం గత 2021 ఫిబ్రవరిమాసం వరకు దరఖాస్తులు చేసుకున్నారు. వీటిలో నూతన కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులు 23,836 మందికాగా, ముటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నవి 3900 దరఖాస్తులున్నాయి. ఇక మొత్తం 28,387దరఖాస్తుల్లో ఇన్స్పెక్టర్ స్థాయిలో 13,854 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.ఇక తహసీల్దార్, ఏఎస్‌ఓ స్థాయిలో 1,515, డీఎస్‌ఓ పరిధిలో 8,234 దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి. కానీ ఆ తర్వాత ఆన్లైన్, మీసేవా కేంద్రాల్లో కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు చేసుకున్నారు.

ప్రభుత్వ పథకాలకు పేదలు దూరం

ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతిపథకానికి రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుంటుండడంతో రేషన్ కర్డులు లేక అర్హులైన పేదలు ఎంతోమంది నేడు ప్రభుత్వ పథకాలకు నోచుకోలేకపోతున్నారు.గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టింది. దీనికి దరఖాస్తు చేసుకునే మహిళల పేరిటరేషన్ కార్డు ఉండాలనే నిబంధన విధించింది. అయినా కొంతమంది మహిళలు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల పరిశీలనలో భాగంగా మహిళల పేరిట రేషన్ కార్డులేని దరఖాస్తులన్నీ సంబంధిత అధికారులు తిరస్కరించారు.కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో కొత్త ప్రభుత్వంలోనైనా రేషన్ కర్డులు అందుతాయని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. మూడేండ్ల క్రితం రేషన్ కార్డు కోసం తాము దరఖాస్తులు చేసుకున్నామని. ఇప్పటివరకు తమ దరఖాస్తులను ఎవరూ పట్టించుకోలేదని దరఖాస్తు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ దరఖాస్తులకు ఇప్పటికైనా మోక్షం కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ధరణి..దారికొచ్చేనా..!





- రెవెన్యూ కార్యాలయాల్లో పేరుకుపోయిన దరఖాస్తులు
- సర్కారు నిర్ణయం కోసం బాధితుల ఎదురుచూపు

'ధరణి' సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసింది. ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి పది రోజుల్లో నివేదికను సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ధరణి వెబ్ పోర్టల్ దారికి వచ్చి భూముల సమస్యకు దారి చూపుతుందా అని రైతులు ఎదురు చూస్తున్నారు. ధరణి వెబ్‌పోర్టల్ అమలులోకి వచ్చిన తర్వాత భూముల సమస్యలను పరిష్కరించడానికి ఆప్షన్లు ఇవ్వకపోవటంతో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. భూముల రికార్డుల్లో తప్పులు దొర్లాయని.. అనేకమంది రెవెన్యూ కార్యాలయాల్లో దరఖాస్తులు అందించారు. పట్టా భూముల సమస్యలను పరిష్కరించాలని కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

.గత ప్రభుత్వం అర్జీదారుల విన్నపాలను పట్టించుకోకపోవటంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 2018లో డిజిటల్ పట్టా పుస్తకాలు జారీ చేయకముందు ఉన్న పట్టాదారు పాసు పుస్తకాల్లో భూమి యజమాని వివరాలు సరిగానే.. ఉన్నప్పటికీ ఆన్‌లైన్ చేసిన సందర్భంలో ఒకరి భూమి మరొకరి పేరు మీదికి మారిపోయింది. ఈ తప్పిదాలను సరిదిద్దడానికి ఆప్షన్లను ఇప్పటి వరకు ఇవ్వలేదు. అలాగే ఒకరి సర్వేనంబర్ మరొకరి పేరుపై రావడం, మాన్యువల్ రికార్డుల్లో పట్టాభూమి అని ఉంటే ఆన్‌లైన్‌లో అసైన్‌మెంట్ అని నమోదు కావటం, యజమానులు, తండ్రి, భర్త పేర్లు తప్పుగా నమోదు కావటం, భూవిస్తీర్ణంలో తేడాలు రావడం ఇలా ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయి. సరిదిద్దడానికి ధరణి వెబ్‌పోర్టల్‌లో ఆప్షన్లు ఇవ్వకపోవటంతో భూముల సమస్యలు సంవత్సరాలుగా పేరుకుపోయాయి. కొందరు రైతుల భూమి తమ ఆధీనంలో ఉన్నా పట్టా మాత్రం వేరేవారి పేరుపై ఉంది. దీంతో అసలు రైతులకు రైతుబంధు, రైతుబీమా ప్రయోజనాలు దక్కడం లేదు. దశలవారీగా ఆప్షన్లను గత ప్రభుత్వం ఇస్తామని చెప్పినా ఆచరణలో అమలు చేయలేదు. తాము అధికారంలోకి వస్తే ధరణిలో సంస్కరణలు తీసుకురావటం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పేర్కొంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది రోజుల్లోనే ధరణిపై సమీక్ష నిర్వహించడంతో తమ భూసమస్యలు పరిష్కారం అవుతాయని దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ధరణిని దారికి తీసుకొచ్చి వీలైనంత తొందరగానే సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ధరణిలో సవరణలు చేయాలి

సందుపట్ల పరమేష్, కంచనపల్లి (నల్లగొండ మండలం)



ధరణి వెబ్‌పోర్టల్ అమలులోకి వచ్చిన తర్వాత భూముల సమస్యలను పరిష్కరించడానికి ఆప్షన్లు ఇవ్వలేదు. అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. భూముల రికార్డులలో తప్పులు దొర్లాయని అనేకమంది రెవెన్యూ కార్యాలయాల్లో దరఖాస్తులు పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ధరణిలో సవరణలు చేసి సమస్యలను పరిష్కరించాలి.

ధరణితోనే అనేక సమస్యలు..

నారి ఐలయ్య
వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. అయితే అందులో అనేక తప్పులు దొర్లాయి. అప్పటి ప్రభుత్వం వాటిని సరిదిద్దలేదు. అనేకమంది రైతులు ఇప్పటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిజిటల్ పాసుపుస్తకాలు జారీ అయినప్పటి నుంచి రైతుబంధు, రైతుబీమా పథకాలకు చాలా మంది దూరమయ్యారు. రెవెన్యూ శాఖ తప్పిదాల వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులపాలయ్యారు.

సెల్ఫ్‌గోల్

- సవాల్ విసిరి ఇరుకునపడ్డ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి
- జ్యుడీషియల్ విచారణకు ఆదేశించిన సీఎం
- బీఆర్ఎస్‌కు ఇబ్బందులేనని ఆ పార్టీ నేతల అంతర్మథనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యుత్ రంగంపై అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ జరిగింది.అధికారం ప్రతిపక్ష పార్టీల నేతల మధ్య వాదోప వాదనలు జరిగాయి.చత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్ల నిర్మాణాలపై జరిగిన అవినీతిపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. చతిస్గడ్ నుండి విద్యుత్ కొనుగోలులో అవినీతి జరిగిందని భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో నాణ్యతలేని పరికరాలు వినియోగించారని అసెంబ్లీ సాక్షిగా అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు చేసుకున్నారు. ప్రధానంగా ఉమ్మడి జిల్లా నేతలు మంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది.నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వీర్ల పాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ పదివేల కోట్ల అవినీతి జరిగిందని దీనికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భాస్కరరావు అవినీతికి పాల్పడ్డారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘాటుగా విమర్శించారు.వెంటనే స్పందించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాటలు కాదు అని, ఆధారాలు చూపించాలని అవినీతిపై విచారణ జరుపుకోవాలని, దానికి తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపితే అవినీతి జరిగినట్టు తేలితే తాను ఏ శిక్షకైనా సిద్ధమన్నారు.అవినీతి లేదని తెలితే అధికార పార్టీ నాయకులు ఏ శిక్ష కైనా సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.మాజీ మంత్రి సవాల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వీకరించి ప్రతిపక్షాల కోరిక మేరకు యాదాద్రి పవర్ ప్లాంట్ పై జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని ఆదేశించారు. దీంతో జగదీశ్‌రెడ్డి పరిస్థితి తాను వేసిన గోతిలో తానే పడ్డట్టు చందంగా మారింది. అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిన చరిత్ర తెలంగాణలో లేదు. ముఖ్యమంత్రి ఆదేశానంతో విచారణ పూర్తిగా సిట్టింగ్ జడ్జి పరిధిలోకి వెళ్ళింది. ఒకవేళ విచారణ జరిగితే అందులో సంధించే ప్రశ్నలు మాజీ మంత్రి ఇచ్చే సమాధానాలు ఏ విధంగా ఉంటాయోనని టిఆర్ఎస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు.ఒకవేళ అవినీతి జరిగినట్టు తెలితే ఆ పార్టీ, గత ప్రభుత్వం, ప్రస్తుత ఎమ్మెల్యేలకు అపవాదం తప్పదు. ఇదే జరిగితే భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు నష్టమేనని ఆ పార్టీ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నారు.

యాదాద్రి థర్మల్ ప్రాజెక్ట్ పరిస్థితి ఇది

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నల్గొండ జిల్లా దామరచర్ల వద్ద తలపెట్టిన 4000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్ రూ.30 వేల కోట్ల తో ప్రారంభించారు. దీనికోసం 4276 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది ఒక్కో మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి 5.01 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించారు.మొత్తంగా 30 వేల కోట్ల రూపాయలు అంచనా వేశారు. దీనిని 2023 నాటికి పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు.2015 జూన్ 8న దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో ఈ ప్రాజెక్టుకు అప్పటి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు.జూన్ 29, 2017న ఈ థర్మల్ పవర్ ప్లాంట్ కు పర్యావరణ క్లియరెన్స్ మంజూరైంది.కేంద్రం వద్ద సవరించిన పర్యావరణ నిబంధనల ప్రకారం నాలుగు వేల మెగావాట్ల ప్రాజెక్ట్ తెలంగాణకు అదనంగా 300 కోట్లు ఖర్చవుతుందని తేల్చి చెప్పారు.దీంతో అతిపెద్ద కేంద్రం బీహెచ్ఎల్ కంపెనీకి యాదాద్రి పవర్ ప్లాంట్ పనులను అప్పజెప్పింది. యాదాద్రి పవర్ ప్లాంటు కు సుమారు 30 వేల కోట్లు కేటాయించగా 4 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు.గతేడాది సీఎం కేసీఆర్ పనులను పరిశీలించారు.ఈ డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసి అందుబాటులో తెస్తామని చెప్పారు.కానీ ఇప్పటివరకు 75 శాతం పనులు పూర్తయ్యాయి.ఇప్పుడు ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోయాయి.

నేడు,రేపు అభివృద్ధి సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశాలు

- అధికారులు పూర్తి స్థాయి నివేధికలతో హాజరు కావాలి
- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేడు హుజూర్‌నగర్, ఈ నెల 24 కోదాడ నియోజక వర్గాలకు సంబంధించి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నందున సంబంధిత అధికారులు పూర్తి స్థాయి నివేధికలతో తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, సివిల్ సప్లయ్ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, మధ్యాహ్నం 12 నుంచి గృహ నిర్మాణ శాఖ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అదే విదంగా ఈ నెల 24న కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, డైరీ అలాగే మత్స్య శాఖలకు సంబంధించి సమీక్షా సమావేశం మధ్యాహ్నం 2 నుంచి పౌర సరఫరాలు, విద్యా అలాగే విద్యుత్ శాఖపై సమీక్షా సమావేశం, సాయంత్రం 4 గంటలకు హెల్త్, హెూమ్ అలాగే పరిశ్రమల శాఖ లకు సంబంధించిన సమీక్ష సమావేశం 6 నుండి 8 గంటల వరకు మున్సిపల్, రెవెన్యూ శాఖలపై సమీక్ష సమావేశాలు ఉంటాయని సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖల అభివృద్ధి , సంక్షేమ పథకాలకు సంబంధించిన పూర్తి స్థాయి నివేధికాలతో హాజరు కావాలని కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సెకండ్ సమ్మరి రివిజన్‌లో భాగంగా చేపట్టే ప్రత్యేక ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.శుక్రవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డితో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతకు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 20 నుంచి ఓటరు జాబీతా సవరణ ప్రారంభమైనదని, 2024 జనవరి5 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని, అర్హులు ఆన్‌లైన్‌లో, లేదా బీఎల్‌వోల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 6న ముసాయిదా ఓట్ల జాబితాను ప్రకటించనున్నామని తెలిపారు. జనవరి 6 నుంచి 22 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారని,2024 ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను ప్రకటిస్తారని తెలిపారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆసరా ఇచ్చేందుకే దుస్తుల పంపిణీ

- ఆర్డీవో చెన్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలైన క్రైస్తవులకు క్రిస్మస్ సందర్భంగా ఆసరా ఇచ్చేందుకే దుస్తులు పంపిణీ, విందు ఇవ్వడం జరుగుతుందని ఆర్డీవో చెన్నయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా విందును ఏర్పాటు చేసి దుస్తులు అందచేసి మాట్లాడారు.రాష్ట్రంలో అన్ని మతాల వారికి పండుగల సందర్భంగా ప్రభుత్వం దుస్తులు అందించి చేయూత ఇస్తుందని తెలిపారు. క్రైస్తవులందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, ఎంపీపీలు నందిని, సునీత, మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు, తదితర మండలాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, దోసపాటి శ్రీనివాస్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



మత్తుపదార్థాల అక్రమ రవాణా నియంత్రణపై సమావేశం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ ఫైర్ ఆరోగ్యశాఖ మున్సిపల్ అన్ని శాఖల ఆధ్వర్యంలో మత్తుపదార్థాల అక్రమ రవాణా నియంత్రణ నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాలు గంజాయి నార్కోటిక్స్ డ్రగ్స్ రహిత రాష్ట్రముగా చేయాలని పట్టుదలతో ఉందన్నారు. దానికి అనుగుణంగా అధికారులు అంతా కూడా పట్టుదలతో ప్రతిష్టాత్మకంగా కృషి చేయాలన్నారు.యువత విద్యార్థులు గంజాయికి అలవాటు పడి తన ఉజ్వలమైన భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు యువతను గమనిస్తూ ఉండాలన్నారు. క్లబ్‌లు, పార్టీలు వంటి సందర్భాలలో కూడా డ్రగ్స్ వినియోగం తరచుగా జరుగుతుందన్నారు.డీఎస్పీ ప్రకాష్ మాట్లాడుతూ అంధ్రా,ఒరిస్సా ప్రాంతాల నుండి పదార్థాలు రవాణా జరుగుతుందని, ఈ విషయంలో పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అక్రమ రవాణాదారులపై ఉక్కు పాదం మోపి వారికి శిక్షలు పడే విధంగా చూస్తున్నామన్నారు. ముఖ్యంగా ఆంధ్ర తెలంగాణ సరిహద్దులైన ప్రాంతాలైనరామాపురం మట్టపల్లి ప్రాంతాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.గంజాయి చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి మద్యం అమ్మే బెల్ట్ షాపులలో కూడా విక్రయిస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు.అటువంటి వారిపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం పరిధిలోని తహసిల్దారులు మున్సిపల్ కమిషనర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేశ విద్యారంగ పరిరక్షణకు జనవరి 12న చలో పార్లమెంట్

- ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో విద్యారంగ పరిరక్షణకు జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ తెలిపారు. శుక్రవారం స్థానిక 60 ఫీట్ల రోడ్‌లో చలో పార్లమెంట్ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.విద్యా రంగాన్ని కాపాడాలని పేర్కొన్నారు.అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందరికీ విద్య ఉపాధి కల్పించాలని పేర్కొన్నారు. జాతీయ స్థాయి మెడికల్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని కోరారు.పసి వయస్సులోనే విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో మతోన్మాద భావజాలాలను జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి జాతీయ ఉద్యమంతో సంబంధం లేని గాడ్సే, సావర్కర్ చరిత్రలను పొంద పరుస్తున్నారని విమర్శించారు. జ్యోతిష్యం, వాస్తు వంటి ఆశాస్త్రీయ భావజాలాలని విద్యార్థుల మెదడులో ఎక్కిస్తూ మొద్దు పరుస్తున్నారని మండిపడ్డారు. ఎన్ఎస్‌టీపీ వంటి



సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయస్థాయి పోటీ పరీక్షలను ఈ సంస్థ నిర్వహించడం ద్వారా విపరీత అధికార కేంద్రీకృతమై విద్యార్థులకు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలు కల్పనకు కనీసం నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బహుళ జాతి కంపెనీ ప్రైవేట్ యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ ప్రభుత్వ యూనివర్సిటీలను నీరు గార్చే కుట్ర చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, నాయకులు వినయ్, శ్రీను, సుమన్, విగ్నేష్, గోపి, అభి,ప్రేమ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్య జీవితంలో గణితం ప్రాముఖ్యత అమోఘం

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్

నవతెలంగాణ-తుంగతుర్తి

నిత్యజీవితంలో గణితానికి ఎంతో ప్రాధాన్యం ఉన్నదని,ప్రతి విద్యార్థి గణితంపై ఇష్టం పెంచుకొని రాణించాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామలత అన్నారు.శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం,గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఈ మేరకు శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర,గొప్పతనాన్ని గణిత ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర బోధకులు నర్సింహ,శేఖర్‌రెడ్డి,మణిత,జావేద్, స్రవంతి,హసీనా, గోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మా ఊరికి బస్సు నడపాలని వినతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మా ఊరికి బస్సు నడపండి అని గరిడేపల్లి మండలం కల్మల్ చెర్వు గ్రామ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాంరెడ్డి కోరారు.శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతు మండలంలోని అతి పెద్ద గ్రామపంచాయితీలలో ఒకటైన కల్మల్ చెరువు గ్రామానికి ఆర్టీసి బస్సును నడపాలని కోరారు. ఈవిషయంపై మిర్యాలగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణికి వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు. గతంలో కల్మలచెర్వు గ్రామానికి మూడు ట్రి ప్పులు బస్ సౌకర్యం ఉందని దానిని పునరుద్ధరించాలని కోరారు. కల్మల్ చెర్వు గ్రామం చుట్టు సోమ్లాతండ, శీత్లా తండ, చెవ్వారిగూడెం, మఠంపల్లి మండలం హనుమంతులగూడెం, గంగానగర్, గారకుంటతండ, పరెడ్డిగూడెం లాంటి గ్రామాలున్నాయని ఈ గ్రామాలన్నింటికి ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. బస్సు సౌకర్యం లేకపోవ డంతో వృద్ధులే. విద్యార్థులకు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పుడు మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిందని, దీంతో ఈచుట్టు పక్కల ఉన్న గ్రామాల్లో వేలాది పేదకుట సంబాలే ఉన్నాయని వారందరికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈవిషయంపై ఆర్టీసి ఉన్నతాధికారులు స్పందించి కల్మల్ చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.ఆమె వెంట మాజి జడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య, మూలగుండ్ల సీతారాంరెడ్డి మీసాల యోహాన్, బాలస్వామి, నరేష్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని కీతవారిగూడెం గ్రామలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు.మిర్యాలగూడ పట్టణంలోని తాళ్లగడ్డకు చెందిన బంటు శ్రీకాంత్(35) బైక్ మిర్యాలగూడ నుంచి హుజుర్నగర్ ఎపుకు వెళ్తుండగా కీతవారిగూడెం చౌరస్తా వద్ద అడ్డంగా వచ్చిన బైక్ ను తప్పించబోయి బ్రేక్ వేయడంతో బైక్ పె నుంచి రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మిర్యాలగూడకు చెందిన శ్రీకాంత్ ఇంటీరియర్ డిజైనర్‌గా పని చేస్తున్నాడు. దీనిలో భాగంగా హుజుర్నగర్లో ఇటివల ఒక షాప్ ప్రారంభించి జీవనం సాగిస్తున్నాడు.శ్రీకాంత్‌కు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.ఎస్సై వెంకట్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

ఖమ్మం నుండి మోతె మండలం కూడలి, ఆత్మకూరుఎస్ మండలం లోని కొన్ని గ్రామాలు కలుపుకొని మక్తా కొత్తగూడెం మిడతనపల్లి, గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుంబూరి దయాకర్‌రెడ్డిని కాంగ్రెస్ జిల్లా నాయకులు బద్దం ప్రవీణ్‌రెడ్డి శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఈ గ్రామాల నుండి ఖమ్మం వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉండటం వలన సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కావున ప్రజలు, రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించి ఖమ్మం, ఖమ్మం చుట్టుపక్కల ప్రాంతాలకు వెళ్లే వారికి ఇబ్బందులు లేకుండా చూడమని కోరామన్నారు.స్పందించిన మంత్రి త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో బొక్క హరీష్‌రెడ్డి, జిల్లేపల్లి భాస్కరాచారి, బత్తినిఉపేందర్‌గౌడ్, బద్దంనిఖిల్,కృష్ణారెడ్డి,గంగరబోయిన బాలకృష్ణ, ట్రాక్టర్ మెకానిక్ మహేష్ చారి, గుండాల రాకేష్‌యాదవ్, చామకూరి మధు ,గణేష్‌గౌడ్,ఉప్పల గణేష్‌యాదవ్,కొత్త శ్రీనివాస్‌రెడ్డి,బండారు మహేష్ ఉన్నారు.

డిసెంబర్28 నుంచే మహిళలకు రూ.500కు గ్యాస్ సిలిండర్?

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ ను రూ.500కు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన ఈ నెల 28 నుంచి దీన్ని అమలు చేయాలని భావిస్తున్నది. ఇందులో భాగంగా సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ అధికారులు గైడ్‌లైన్స్‌ను వేగంగా ప్రిపేర్ చేస్తున్నారు.కస్టమర్లు ఎంత మంది ఉన్నారు..ఎవరికి వర్తింప జేయాలి..ప్రభుత్వంపై పడే భారం ఎంత..? అనే లెక్కలు తీస్తున్నారు. రాష్ట్రంలో ఒక కోటి 20 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.నెలకు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయి.మహాలక్ష్మి పథకం అమలుకు ఎంత లేదన్నా ఏడాదికి దాదాపు రూ. 3 వేల కోట్లకు పైగా ప్రభుత్వంపై భారం పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.రూ. 500కే సిలిండర్' స్కీమ్‌కు గైడ్‌లైన్స్ రూపొందించే పనిలో సివిల్ సప్లయ్స్ ఆఫీసర్లు బిజీగా ఉన్నారు.కుటుంబ యూనిట్‌గా తీసుకోవాలా..లేక మహిళల,పేరుతో ఉన్న కనెక్షన్లకే సబ్సిడీ ఇవ్వాలా.. అనే దాని పై ప్రధానంగా చర్చ జరుగుతున్నది.కేవలం మహిళల పేరుతో గ్యాస్ కనెక్షన్లను లెక్కలోకి తీసుకుంటే.. అవి 70 లక్షల వరకు ఉన్నాయి. ఒకవేళ సర్కారు మహిళలకే ఇవ్వాలని మార్గదర్శాలు ఇస్తే గ్యాస్‌కనెక్షన్లలో 'నేమ్ చేంజ్' అనే ప్రొవిజన్ ఉండడంతో మిగతా కనెక్షన్లన్నీ మహిళల పేరుపై మార్చుకోవడానికి ఎల్పీజీ డీలర్ల వద్ద కస్టమర్లు క్యూ కట్టే ఛాన్స్ ఉంది.మహిళల పేరుమీదున్న కనెక్షన్లకే రూ. 500కు సిలిండర్ అని మార్గదర్శకాలు రూపొందించినా.మిగతావాళ్లు కూడా నేమ్ చేంజ్' ఆప్షన్ను ఉపయోగించుకుంటారన్న వాదన వినిపిస్తున్నది.

పబ్లిక్‌క్లబ్ కార్యవర్గంపై నిరాధార ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-సూర్యాపేట

రాజకీయ వ్యక్తిగత దురుద్దేశాలతో పబ్లిక్ క్లబ్ కార్యవర్గంపై బురద చల్లడం సబబు కాదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని క్లబ్ కార్యదర్శి పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పబ్లిక్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.20 నెలలుగా ఏ సభ్యుడు కూడా క్లబ్ అభివృద్ధి, లెక్కల గురించి ఎటువంటి వివరణ అడగకుండా నేరుగా మీడియాకు ఎక్కి ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. పబ్లిక్ క్లబ్ నిధులు ,లెక్కల విషయంలో ఏమైనా తేడాలు ఉంటే పూర్తి బాధ్యత కార్యవర్గానిదే అని, దీనిపై విచారణకు తాము సిద్ధమన్నారు.గతంలో సమకూరిన నిధులు లేకపోయినా కేవలం దుకాణాల ద్వారా వచ్చే అద్దెతో



జీతభత్యాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మిగిలిన వాటితో క్లబ్‌ను అద్భుతంగా అభివృద్ధి చేశామని చెప్పారు.కార్యవర్గానికి వ్యక్తిగత రాజకీయ ఎజెండాలు లేవని, కేవలం క్లబ్ సభ్యులు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు కేవలం ప్రమాణ స్వీకార ఉత్సవం రోజు తప్ప మళ్ళీ ఎప్పుడు చేయ లేదన్నారు.ఏమైనా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగి ఉంటే అవి సొంత సంస్థ అయిన మనం వికాస వేదిక ద్వారా జరిపినవే తప్ప క్లబ్‌కు సంబంధం లేదన్నారు.ఆడిటోరియం అద్దె బకాయి విషయంలో తాము ఎంతో ప్రయత్నించి చివరికి ఆ విషయంపై కోర్టులో పిటిషన్ వేశామన్నారు.గత కార్యవర్గాలన్ని నూతన సభ్యత్వాలు ఇవ్వడం ద్వారా నిధులు సమకూర్చుకొని ఆ నిధుల విషయంలో సరైన వివరణ ఇవ్వలేక పోయాయన్నారు.20 నెలల కాలంలో ఒక సభ్యత్వం కూడా తాము ఇవ్వలేదని పేర్కొన్నారు. లభ్యమైన కొద్దిపాటి వనరులలో ప్రతి రూపాయిని ఎంతో పవిత్రంగా ఖర్చుపెట్టి క్లబ్ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయంగా నిలిపామని తెలిపారు. నిధుల వినియోగము అకౌంట్స్ విషయంలో ఏ విచారణకైనా తాము సిద్ధమని పేర్కొన్నారు. అతి త్వరలో జనరల్ బాడీ నిర్వహించి లెక్కలన్నింటిని చార్టెడ్ అకౌంటెంట్ ద్వారా సర్టిపై చేయించి గౌరవ సభ్యుల ముందు ఉంచుతామని తెలిపారు. అదేవిధంగా ఆర్డీఓను కలిసి ఎన్నికలునిర్వహించాల్సిందిగా కోరుతామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహణకు సహకరిస్తామన్నారు. దయచేసి ఎవరూ కూడా క్లబ్ ఇమేజ్‌ను పాడు చేసే విధంగా ఆరోపణలు చేసి బజారుకి ఎక్కవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో క్లబ్ కార్యవర్గ ఉపాధ్యక్షులు పెండెం చంద్ర శేకర్,సంయుక్త కార్యదర్శి దాసరి శ్రీనివాస్, భోనగిరి భాస్కర్, కార్యవర్గ సభ్యులు చిలుముల సునీల్ రెడ్డి,చిప్పలపల్లి జయశంకర్,చెరుకు శ్రీనివాస్, మాదం శెట్టి వీరయ్య,తాహెర్ పాష,గుండపునేని కిరణ్ కుమార్, కెక్కిరేణి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

పుట్టినరోజు వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, షాబుద్దీన్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో ఎండి అక్బర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అక్బర్ స్నేహితుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి పండ్లు, జ్యూస్ పంపిణీ చేయడం జరిగింది.తధానంతరం విజయవాడ రోడ్డులో గల శనగల రాధాకృష్ణ అనాధ ఆశ్రమంలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎండి అక్బర్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా బ్లడ్ డొనేషన్, అనాధ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో దగడు సాయి, సుమంత్,స్నేహితులు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు షేక్‌రఫీ ఇటీవల కాలంలో ఇంటి వద్ద ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడడంతో కాలు ఎముకచిట్లి నడవలేని పరిస్థితిలో ఉండడంతో పలువురు నాయకులు శుక్రవారం పరామర్శించారు.పరామర్శించిన వారిలో టీపీసీసీ డెలిగేట్స్ లక్ష్మీనారాయణ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కౌన్సిలర్ గంధం యాదగిరి,చేకూరి శ్రీకాంత్,చీమశేఖర్,దొంతకాని అంజయ్యగౌడ్, సునీల్,రత్నాకర్, తోటపల్లి నాగరాజు, సాగర్ మౌలానా చింతకుంట్ల సూర్యం తదితరులు ఉన్నారు.

రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రైతులందరూ కూడా బోరుబావులలో ఉన్న నీటి లభ్యతను బట్టి వరి సాగు చేయాలని, మెట్ట పంటలైన మినుము, బొబ్బర్లు, పెసలు సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కోదాడ, చిమిర్యాల రైతువేదికలలో రైతులతో మాట్లాడుతూ వరి పంటలో జింక్‌లోపం, మోగి పురుగు నివారణా చర్యలు తీసుకోవాలన్నారు.పంట వేసిన వెంటనే క్రాప్‌బుకింగ్ యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో పంటలు, ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయవిస్తరణఅధికారులు నగేష్, ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.



'సీఎం, ఎమ్మెల్యేసామేలుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు'

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజాస్వామ్యాన్ని,ప్రజాతీర్పును గౌరవించకుండా రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పై గాదరి అనుచిత వ్యాఖ్యలు సబబు కాదని ఎన్ఎస్‌యూఐ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నాల సృజన్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గాదరికి అధికారం కోల్పోయినా అహంకారం తగ్గలేదన్నారు.విద్యార్థి ఉద్యమ నాయకుడిగా చెప్పుకునే గాదరి కిషోర్ పదేండ్లుగా ప్రజాప్రతినిధిగా ఉండి ఎన్ని ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కాలేజీలు తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలోని రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని, ఇసుక దందా, భూదందా చేసి ప్రశ్నించిన వాళ్ల మీద తన ప్రయివేట్ సైన్యంతో దాడులు చేయడం గాదరి నైజమన్నారు. నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ఇంత వ్యతిరేకత ఎవరి మీద లేదని, అందుకే 50 వేల పైచిలుక ఓట్ల ప్రజలు ఓడించి తగిన గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు.దొంగ నోట్లతో అక్రమ సంపాదనతో వందల కోట్లు గడించిన అహంకారంతో 10 నెలల్లో మళ్లీ తానే ఎమ్మెల్యేను అంటూ మాట్లాడడం ఆయన నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. ఉద్యమ నేత అయిన మందుల సామేలుకు ఏమైనా గాదరిది బాధ్యత అన్నారు.గాదరి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

ఆయిల్ ఫామ్ తోటల పరిశీలన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని మాచారం గ్రామంలో సాగు చేస్తున్న ఆయిల్‌ఫామ్ తోటలను శుక్రవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.శ్రీధర్‌గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి తోటలు ఏపుగా పెరగడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించి, ఎరువులు యాజమాన్యం, నీటి యాజమాన్యం సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. రైతులు తప్పనిసరిగా అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని సూచించారు.రబీ సీజన్‌లో అనువైన అంతర పంటలుగా కూరగాయలు, పుచ్చకాయ, దోస, పచ్చిమిర్చి, వేరుశనగ వంటి పంటలను సాగు చేసుకోవచ్చని సూచించారు.గొర్రె పిల్లల పెంపకం కూడా చేపట్టవచ్చుని, సమీకృత వ్యవసాయానికి ఫామాయిల్ తోటలు బాగా ఉపయోగపడుతాయన్నారు. నమ్మకమైన నీటి వసతి ఉన్న రైతులు ఫామాయిల్ తోటలు సాగు చేసుకొని ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ ఉద్యానశాఖ అధికారి కన్న జగన్, పతంజలి ఫామాయిల్ కంపెనీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, రైతులు తూముల ఇంద్రసేనారెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి, సైదులు, లింగయ్య పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

నేడు మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ నెమ్మాదిభిక్షం అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కాగా గురువారం నిర్వహించాల్సిన సమావేశం కోరం పూర్తి కాకపోవడంతో శనివారం నిర్వహిస్తున్నట్టు ఈ సమావేశానికి మాజీ మంత్రి, ఎంఎల్ఏ గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరవు తారన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు అధికారులు సమావేశానికి సకాలంలో హాజరై ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకు రావాలని, తగిన నివేదికతో అధికారులు సమాధానం అందించాలని పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆత్మకూరు(యస్)లో శుక్రవారం ఘనంగా గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్ పూలమాలలేసి నివాళులర్పించారు. వారు గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వివిధ గణిత ప్రతిభాపాటవ పోటీలు టాలెంట్‌టెస్ట్, క్విజ్ మొదలగు వాటిల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం అన్నపూర్ణచారి, మల్లారెడ్డి, శిరీష,మల్లీశ్వరి,రవికుమార్,రఘు,అనిత పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గోదాదేవి పూజా కార్యక్రమాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని టీజీర్స్‌కాలనీలో ఉన్న జ్ఞాన సరస్వతి దేవాలయంలో భక్తులు శుక్రవారంభక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం ఆల్వార్ కావ్య ప్రబంధ ప్రాజెక్టు ప్రచారకులు ముడుంబా దామోదరచార్యులు ధనుర్మాసం యొక్క గొప్పతనాన్ని ఈ మాసంలో పూజా కార్యక్రమాలు చేయడం వల్ల కలిగే ఫలితాలను అర్థమయ్యే రీతిలో భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి, సుకన్య, కృష్ణవేణి,అట్లూరి మంజుల, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్‌లైన్ ఏర్పాటు పట్ల వార్డు ప్రజల హర్షం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని 26వ వార్డులో పాత విద్యుత్ లైన్‌ను, స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త విద్యుత్ తీగలు, స్తంభాలు ఏర్పాటు చేయడం పట్ల శుక్రవారం అవార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పబ్బాగీత మాట్లాడుతూ మా ఏరియాలో విద్యుత్ సమస్యతో ఫ్రిడ్జ్ లు,ఏసీలు కాలిపోతున్నాయని గతంలో తాను విద్యుత్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లానని తెలిపారు.ఇంతకాలం తమ సమస్య పరిష్కారం కాలేదని ఎమ్మెల్యేగా ఉత్తమ్,పద్మావతిరెడ్డి గెలవగానే తన విన్నపం మేరకు సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి, విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేవూరి, వెంకటాచారి, లక్ష్మీ, దుర్గ, పద్మ, అభినేష్, మారుతీ రవి, పబ్బ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఒకటో వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లిఅర్చన రవి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గెల్లి రవి మాట్లాడుతూ కొమ్ము శ్రీనివాస్‌కు పార్టీ ఆదేశాల మేరకు తమ వంతు సహకారం చేస్తామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కస్తాల శ్రావణ్‌కుమార్, కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మీ, వెలిదండ సరితవీరారెడ్డి, రవినాయక్,వీర్లపాటి గాయత్రి, భాస్కర్, అమరబోయిన సతీష్,మలిదశ ఉద్యమకారుడు ఎడ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

'ఎండీఆర్'లో శ్రీనివాస్ రామానుజన్ జయంతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎండీఆర్ విద్యాసంస్థల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాసన్ రామానుజన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలచైర్మెన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఇటువంటి దినోత్సవాలు కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ విద్యార్థుల్లో గణితం పట్ల అవగాహన పెంపొందిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమాలు తమ విద్యాసంస్థ ఆనవాయితీగా నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యం పెంపొందించుకునే విధంగా విద్యాసంస్థ కార్యక్రమాలను రూపొందించి నిర్వహిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యతోపాటు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాలలో వస్తున్నమార్పులను వాటిపట్ల విద్యార్థులకు అవగాహనను పెంపొందిస్తున్నామన్నారు.ప్రధానంగా గణిత బోధనా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏట నర్సిరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

నవతెలంగాణ-మధిరాల

మండలంలోని ముకుందాపురం సర్పంచ్ అక్కిరెడ్డి జ్యోతిఉపేందర్‌రెడ్డి శుక్రవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసినా గుర్తింపులేకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసినట్టు తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జీవితంలో ఏ సందర్భంలోనైనా విశ్వాసంతో ముందుకు వెళితే, వారి వెంట దేవుడు అండగా ఉంటాడని, బైబిల్ కూడా అదే బోధిస్తోందని అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక అన్నారు. సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో భాగంగా టీఎన్జీవో సూర్యాపేట అధ్యక్షులు జానీమియా,కార్యదర్శి దున్న శ్యామ్‌లతో కలిసి శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెమీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గతం మర్చిపోయి అహంకారం చూపించని వారిని దేవుడు ఉన్నతస్థానంలో నిలుపుతాడన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి, కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డి, టీఎన్జీఓ సంఘం నాయకులు,జిల్లా అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అధికారా? ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దొంగలించే అధికారా.!

- వ్యక్తిగత ప్రాథమిక సమాచారాన్ని అందిస్తున్నది ఎవరు..?
- కాల్‌డేటా తెప్పించుకునే అధికారం ఒక అధికారికి ఉందా?
- కమిషనర్ అనుమతి లేకుండా కాల్ డేటా తీసుకోవచ్చా?

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించకుండా దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాయి. అందుకు సంబంధించిన జీవోను జారీ చేసింది. ఇప్పటికే కేంద్రంలోను, రాష్ట్రంలోనూ పలు కేసులు నమోద య్యాయి.అయినా కూడా నల్లగొండ జిల్లాలోని ఓ శాఖకు సంబంధించిన అధికారిణి ఆమెపై వచ్చిన ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకు కిందిస్థాయి అధికారులు ఎవరు ఎవరితో మాట్లాడు తున్నారని గుర్తించి ఇబ్బందులు పెడు తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ అధికారా.. లేదా ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే అధికారా.. అంటూ కార్యాలయ సిబ్బంది మండి పడుతున్నారు. వాస్తవానికి సదరు అధికారినికి వ్యక్తిగత సమాచారాన్ని అందిస్తున్నది ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. కాల్ డాటా తెప్పించుకునే అధికారం ఓ అధికారికి ఉంటుందా? అంటూ పలువురు ఆశ్చర్యానికి గురి కావడం విశేషం. ఇటీవలే ఓ ప్రభుత్వ శాఖకు సంబంధించి అవినీతి, ఆరోపణలు పత్రికలలో ప్రచురితం అవు తున్నాయనే కసితో కాల్ డేటా ఆధారంగా సిబ్బందిని వేధింపులకు గురి చేయడం ప్రారంభించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

అయితే అవినీతి, ఆరోపణలపై అధికారిని దృష్టి సారించకుండా కార్యాలయాల్లో జరిగే విషయాలు ఎలా బయటకి వెళుతున్నాయంటూ సిబ్బందిపై నిగా పెట్టడం గమనార్హం. తనపై వస్తున్న అవినీతి, ఆరోపణలు పట్టించుకోకుండా సదరు అధికారిని తమపై నిగా పెట్టడం ఏంటని కార్యాలయ అధికారులు, సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారిని పెట్టేవేధింపులు భరించలేక కలెక్టర్ ను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ఏపీఓ ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ ను కలిసి తమ బాధలను చెప్పుకోవడమే కాకుండా ఆ అధికారినిపై కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

చట్టం ఏం చెబుతుంది అంటే..

సిసిఎల్ఏ నిబంధన ప్రకారం ఏ వ్యక్తి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులు సేకరిస్తే నేరంగా పరిగణించబడతారు. వ్యక్తిగత సమాచారం దొంగిలించబడకుండా గోప్యంగా ఉంచడం కోసం దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాయి. పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ అయినా అనంతరం పై అధికారుల అనుమతిని ఇస్తేనే ఫోన్ కాల్ డేటాను సేకరించవచ్చు. వాస్తవానికి ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా జరిగిన పనుల వివరాలను ప్రజలు తెలుసుకోగలిగే సమాచారాన్ని అందరూ తెలుసుకోవచ్చు.అంతే తప్ప ఎక్కడపడితే అక్కడ.. ఎవరు పడితే వారు కాల్ డేటాను సేకరించడం. వ్యక్తిగత విషయాలు చెప్పడం శిక్షార్హం.మరి నల్లగొండ జిల్లాలోని ఓ శాఖకు సంబంధించిన అధికారిని తమ కార్యాలయంలో పనిచేసే అధికారుల సిబ్బంది వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ఇబ్బందులకు గురి చేస్తుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడ కొసమెరుపు ఏంటంటే సాంకేతికతను ఆధారంగా చేసుకుని కొందరు అధికారుల అండదండలతో, రాజకీయ పలుకుబడిని ఉపయోగించి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం ద్వారా ఈ అధికారిని కూడా శిక్షార్హురాలు అవుతారని తెలియకపోవడం విశేషం.

మిగతా సమాచారం వచ్చే సంచికలో...

విద్యారంగ పరిరక్షణ కోసం పార్లమెంట్ ముట్టడి

నవతెలంగాణ-భువనగిరి



దేశంలో విద్యారంగ పరిరక్షణకు విద్యారంగాన్ని కాపాడాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అందరికీ విద్య ఉపాధి కల్పించాలని జాతీయ స్థాయి మెడికల్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. శుక్రవారం భువనగిరిలో చలో పార్లమెంట్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. చిన్న వయసులోనే విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో మతోన్మాద భావజాలాలను జొప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయకరణ చేస్తున్నారని విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో జాతీయ ఉద్యమ నాయకుల చరిత్రను తొలగించి జాతీయ ఉద్యమంతో సంబంధంలేని గాడ్సే, సావర్కర్ చరిత్రలను పొందపరుస్తున్నారన్నారు. జ్యోతిష్యం వాస్తు వంటి అశాస్త్రీయ భావజాలాలని విద్యార్థుల మెదడులో ఎక్కిస్తూ పొందు పరుస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 7800 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్, పట్టణ ఉపాధ్యక్షులు రాయమోజు రమణ పట్టణ నాయకులు యశ్వంత్, అజయ్, సిద్ధూ, మల్లికార్జున్, అభిషేక్ సోహెల్, శివ, పాండు, అవినాష్ పాల్గొన్నారు.

అక్బరుద్దీన్ ఒవైసీ పుట్టగతులుండవ్ ఖబడ్దార్

నవతెలంగాణ-మర్రిగూడ



ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ నోరు అదుపులో పెట్టుకోవాలని దళితులతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవు.. ఖబర్దార్ అని దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు జిల్లా కిషోర్ మాదిగ హెచ్చరించారు. శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గురువారం ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఒక దళిత నేత అయినటువంటి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను నువ్వు బచ్చగాడివని, పెద్దవాళ్ల పట్ల గౌరవ పూరితంగా మాట్లాడాలని కించపరిచేవిధంగా మాట్లాడడం ఒక దళిత బిడ్డను చట్టసభ సాక్షిగా అవమానపరిచినట్లుగా ఉందన్నారు.ఒక దళిత శాసనసభ సభ్యుడిని పట్టుకొని నువ్వు బచ్చాగాడివి అని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.దీనిపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ,ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్ ఆదేవిధంగా దళిత మేధావి వర్గం పార్టీలకతీతంగా స్పందించి దీనిని తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు.ఒక చట్ట సభలోనే ఒక దళిత ఎమ్మెల్యేకు గౌరవం లేకపోతే ఇక సాధారణ దళిత వర్గాలకు చెందిన వ్యక్తులకు సమాజంలో ఎలాంటి విలువలు ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు.దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రస్తుత శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లేనిచో దళిత సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిరిపంగి శ్రీనివాస్, దామెర పాపయ్య, జిల్లా చంటి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించాలి:ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ



ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులను ఆదేశించారు.. శుక్రవారం స్థానిక మిషన్ కాంపౌండ్ చర్చిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రిస్మస్ బట్టల పంపిణీ మరియు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు ప్రజలకు సేవ చేసేందుకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. సమస్యలు చెప్పుకునేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం 155 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ చెక్కులు, వెయ్యి మందికి క్రిస్మస్ బట్టలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్ల గాసు జాన్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ లు జాల నరసింహారెడ్డి ,దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త దేవేందర్ నాయక్, తాసిల్దార్ సంతోష్ కిరణ్, కమీషనర్‌వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు పున్న వెంకటేశ్వర్లు, సిరందాసు కృష్ణయ్య పాల్గొన్నారు.